సాక్షి 24|7

విజయనగరం

గురువారం 24-8-2017

సాక్షి పాఠకులు



నేటి సంచికతో వినాయక వ్రతకల్పం ప్రత్యేక అనుబంధం ఉచితంగా అందుకోగలరు.

జెడ్పీ సీఈఓగా వెంకటరావు -6లో

తపాలా ఉద్యోగుల నిరసన -10లో



గిరిసీమల్లో రహదారిద్య్రం



రహదారి లేక అడవిలో కాలిబాటన వెళుతున్న ప్రభుత్వ సిబ్బంది, గిరిజనులు

రాళ్లల్లో... ముళ్ల దారుల్లో... అడవి బిడ్డలు అవస్థలు పడుతున్నారు. కనీసం నడవాలన్నా నరక యాతన అనుభవిస్తున్నారు. అత్యవసర వేళ అంబులెన్సులు సైతం అందుబాటులోకి రాక కష్టాలు చవిచూస్తున్నారు. పురిటి నొప్పులు వస్తే నిండు చూలాలిని డోలీ కట్టి మోసుకెళ్లడం అలవాటు చేసుకున్నారు. మన్యం మహిళలు మైళ్లకొద్దీ కొండలు.. గుట్టల దారులు దాటుకుంటూ నీరు తెచ్చుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోక కునారిల్లుతున్నారు. చివరికి వారే డొంకలు తొలగించుకుంటూ దారులు వేసుకుంటున్నారు.

- అక్కడ నడవాలన్నా... నరకయాతనే!
- రహదారుల నిర్మాణంలో సర్కారు నిర్లక్ష్యం
- హామీలకే పరిమితమవుతున్న పాలకులు
- వాహన రాకపోకలు సాగక అందని అత్యవసర వైద్యం
- గాలిలో కలసిపోతున్న గర్భిణుల ప్రాణాలు
- ఎన్నేళ్లయినా మెరుగుపడని గిరిజన గూడలు

సాక్షిప్రతినిధి విజయనగరం:

జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో మూడేళ్లుగా రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కొత్త రోడ్ల నిర్మాణం జరగలేదు. నిధులున్నా ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నా, పాలకుల నిర్లక్ష్యం వల్ల నేటికి దారులు ఏర్పడలేదు. దీంతో గిరిజనులు ఇబ్బందులు పడుతూ అభివృద్ధికి దూరమవుతున్నారు. చదువు కోవడానికి వెళ్లలేక గిరిజన యువత నిరక్షరాస్యులుగానే

- మిగతా 2వపేజీలో ▶



కొలువు తీరేందుకు రెడీ -8,9లో



రామతీర్థం దేవస్థానం

రామతీర్థం... ఉత్తరాంధ్ర భద్రాద్రిగా వినుతికెక్కింది. భక్తుల విశ్వాసాన్ని చూరగొంటోంది. కానీ పాలకుల కరుణకు నోచుకోలేకపోతోంది. రాష్ట్ర విభజనానంతరం భద్రాచలం తెలంగాణకు వెళ్లిపోగా... సర్కారు పరంగా శ్రీరామనవమి ఉత్సవాలు ఇక్కడే జరపాలని నిర్ణయించినా... చివరి దశలో ఒంటిమిట్టకే ఆ అవకాశం దక్కింది. ఇక్కడా సర్కారు ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నా... అభివృద్ధి విషయంలో పట్టించుకోకపోవడం... పాలకమండలి ఏర్పాటులో కొనసాగుతున్న జాప్యంతో ఆలయాన్ని అనాథలా వదిలేశారన్న భావన వ్యక్తమవుతోంది.

అయ్యో... రామా!



ఇటీవలే ఎండలో ఆరబెట్టిన పప్పుదినుసులు

నెల్లిమర్ల రూరల్: ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే రామతీర్థానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఏడాదికి దాదాపు రూ. రెండు కోట్లకు పైగానే ఆలయానికి ఆదాయం వస్తుంది. రాష్ట్ర విభజనానంతరం ఆంధ్రా భద్రాద్రిగా చరిత్రకు ఎక్కాల్సిన సమయంలో వివిధ కారణాలతో ఒంటిమిట్టకు ఆ అవకాశం వెళ్లిపోయింది. అయినప్పటికీ

- మిగతా 2వపేజీలో ▶

- రామతీర్థం దేవస్థానం అభివృద్ధిపై శీతకన్ను
- అమలుకు నోచుకోని సర్కారు హామీలు
- వచ్చిన నిధుల వినియోగంపైనా నిర్లక్ష్యం
- పాలకమండలి లేక పర్యవేక్షణ కరువు
- అనాథలా వదిలేసిన పాలకులు
- దేవస్థానానికి వచ్చే సరకులపైనా పరిశీలన కరువు

7వ వర్ధంతి



మంచికి, మానవత్వానికే ప్రతిరూపమై మా అందరి శ్రేయస్సుకోసం కృషి చేసిన మీరు మా నుండి దూరమై నేటికి ఏడు సంవత్సరములు గడిచినను మీతో గడిపిన మధుర స్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ రెడ్డి అప్పలనాయుడు గారు
(సింహాచలంనాయుడు)
మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్
గజరాయునివలస గ్రామము, బాడంగి మండలం
మరణం : 24-8-2010

తండ్రి : రెడ్డి బంగారునాయుడు
భార్య : రెడ్డి సింహాచలం

తమ్ముళ్లు :
రెడ్డి నాగేశ్వరరావు
రెడ్డి ఈశ్వరరావు
రెడ్డి రామునాయుడు, NRI
రెడ్డి త్రినాథరావు Air Force
బావమరిది :
మూడడ్ల సింహాచలం Post Master
చెల్లెళ్లు : మూడడ్ల రమణమ్మ, బండారు నారాయణమ్మ

కుమారుడు : రెడ్డి శ్రీనివాసరావు, MBBS

కుమార్తెలు
తెంటు శోభారాణి M.Sc.,
మూడడ్ల శ్రీలక్ష్మి Asst. Manager, SBI
రెడ్డి ప్రమీల B.Sc., B.Ed.,

అల్లుళ్లు
తిరుపతినాయుడు Mearchant Navy
శ్రీనువాసరావు Navy

మరదలు : రెడ్డి రమణి

సాక్షి, బొబ్బిలి సెల్ : 99516 02966

అయ్యో... రామా!

మొదటి పేజీ తరువాయి

ఒంటిమిట్ట రామాలయం మాదిరిగా రామతీర్థంలోనూ అధికారికంగా శ్రీరామనవమి వేడుకలను మూడేళ్ల నుంచి నిర్వహిస్తున్నారు.

అమలుకాని హామీలు...

మొదటిసారి శ్రీరామనవమి వేడుకలకు విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు రూ. కోటి 70లక్షలతో దేవస్థానం అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. అయితే ఇప్పటి వరకూ కేవలం రూ. 50లక్షలు మాత్రమే కేటాయించారు. వీటితో రాజగోపురం, శాండ్‌బ్లాస్టింగ్, పుష్కరఘాట్ల అభివృద్ధి, తదితర పనులు చేపడుతున్నారు. అయితే అవీ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం వల్ల అరకొరగానే ముగించేస్తున్నారు. దీనికి తోడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, స్థానిక సిబ్బంది అడ్డగోలు నిర్ణయాలతో క్షేత్ర అభివృద్ధి జరగడం లేదంటూ స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సిబ్బంది మధ్య భేదాభిప్రాయాలు

రామతీర్థం దేవస్థానంలో పని చేస్తున్న సిబ్బంది మధ్య సయోధ్య కానరావడంలేదు. ఒకరిపై ఒకరికి పడకపోవడం... ఇక్కడ జరిగే విషయాలపై పరస్పరం ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకోవడం పరిపాటిగా మారింది. దీనిపై అధికారులు కూడా సీరియస్‌గా వ్యవహరించకపోవడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే వారి బాగోగులు చూసే వారే కరువయ్యారు. ఇక్కడ సిబ్బంది, అధికారుల వైఖరి కారణంగానే దాతలు కూడా ముందుకు రావడం లేదనే విమర్శలు ఉన్నాయి. విధి నిర్వహణలో అలసత్వం, ఆలయ అభివృద్ధికి అధికారగణంలో చిత్తశుద్ధి కరువైంది. మారిన పరిస్థితులను బట్టి పాలక మండలి కూడా ఇప్పటికీ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వచ్చేవి నాసిరకం సరుకులే

రామతీర్థానికి నిత్యాన్నదానం, ప్రసాదాల తయారీ, స్వామివారి భోగం తదితర వాటికి వస్తున్న సరుకులు చాలావరకూ నాసిరకంగానే ఉంటున్నట్టు తెలుస్తోంది. సరఫరా చేస్తున్న పప్పు దినుసులు కొద్ది కాలంలోనే పురుగులు పడుతుండడంతో అక్కడి సిబ్బంది తరచూ వాటిని ఎండలో ఆరబెడుతున్నారు. టెండరు ఖరారు చేసుకున్నప్పుడు సంబంధిత వ్యాపారి చూపించిన శాంపిల్స్‌కు ప్రస్తుతం సరఫరా చేస్తున్న సరుకులకు చాలా తేడా కనిపిస్తోందని ఆలయ వర్గాల వారే చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా... ఆ వ్యాపారిని హెచ్చరించిన పాపాన పోలేదు. ఈ ఉదంతం బయటకు పొక్కడంతో దేవస్థానంలో పని చేస్తున్న సిబ్బంది మొత్తం మేల్కొని ఉన్న సరుకులను బాగు చేసినట్లు, పాడైపోయిన సరుకులను కూడా మార్చినట్టు తెలుస్తోంది. ఈ విషయాలపై ఆలయ సిబ్బందిలో సమన్వయలోపమే కారణంగా స్పష్టమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోజు రోజుకూ ఆదరణ పెరుగుతున్న రామక్షేత్రం అభివృద్ధికి పాటు పడాలని ఉన్నతాధికారులు కూడా నిత్యం పర్యవేక్షణ జరపాలని భక్తులు కోరుతున్నారు.

కమిటీని వేయిస్తాం

రామతీర్థం దేవస్థానానికి నాసిరకం సరుకులు వస్తున్నాయని ఈ విషయంలో ఇటీవల కాలంలో అక్కడ సిబ్బంది తగాదా పడుతున్నారని నా దృష్టికి వచ్చింది. ఆలయ ఈఓతో పాటు నేరుగా వెళ్లి అర్చకులు, సిబ్బందితో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఈ సారి నుంచి సరుకులు వచ్చినపుడు వాటి నాణ్యతను పరిశీలించి బాగోలేక పోతే వెనక్కి పంపించే బాధ్యత కమిటీకి అప్పగిస్తాం. విధినిర్వహణలో సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో వ్యవహరించాలి. లేకపోతే చర్యలు తప్పవు.

– ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి, దేవాదాయశాఖ డీసీ


ప్రధమ వర్ధంతి
క్రమశిక్షణే ఊపిరిగా, నిరంతరం శ్రమిస్తూ, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మాకు సంఘంలో గౌరవప్రదమైనస్థానాన్ని కల్పించిన మీరు స్వర్గస్తులై నేటికి సం॥ గడిచిననూ మీ మధురస్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య : శిగలపెల్లి రోహిణికుమారి
కుమారుడు - కోడలు
డా॥ శిగలపెల్లి వరప్రసాద్ - డా॥ గీత
BDS, PGDHA, PGCOI Govt. Dental Surgeon
BDS, Dental Surgeon
NARAYANA DENTAL CLINIC
కుమార్తె - అల్లుడు
ఉప్పాడ కృష్ణవేణి - వెంకటరమణమూర్తి
Hostel Welfare Officer
Chief Engineer Officer, Merchant Navy
మనుమలు, మనుమరాండ్రు
U. త్రిశాంత్, U.జొగేందర్, S.మోక్షిత
మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ శిగలపెల్లి నారాయణరావు గారు
Rtd., SI (R), 5th APSP, VZM
మరణం : 04-09-2016
Plot No.34, CB కాలనీ, కంటోన్మెంట్, విజయనగరం. Ph: 08922 222266

నిలిచిపోయిన మీ సేవలు

- బయోమెట్రిక్ డివైజ్ లేకపోవడమే కారణం
- జిల్లాలో 130 కేంద్రాల సేవలు బంద్
- 27లోగా ఏర్పాటు చేయకుంటే శాశ్వత మూత

జామి(శృంగవరపుకోట):

బయోమెట్రిక్ డివైజ్ లేని కారణంగా మీ సేవ కేంద్రాలను గడచిన వారం రోజులుగా అధికారులు నిలిపివేశారు. ఐదు నిమిషాల్లో పట్టాదార్ పాస్‌బుక్ మీ సేవ కేంద్రం ద్వారా జారీ చేయాలంటే ఆ భూయజమాని బయోమెట్రిక్ తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు డివైజ్ అవసరం. అయితే జిల్లాలో వాటిని ఏర్పాటు చేసుకోలేని 130 కేంద్రాలను ఈ నెల 17వ తేదీనుంచి అర్ధంతరంగా నిలిపివేశారు. దీంతో నిర్వాహకులు... వాటికోసం వచ్చే ప్రజలు ఇప్పుడు అవస్థలు పడుతున్నారు.

దారుణంగా పెరిగిపోయిన పరికరాల ధరలు

బయోమెట్రిక్ డివైజ్‌కు ఏర్పడిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వాటిని విక్రయించేవారు ఇష్టానుసారం ధరలు పెంచేశారని మీ సేవ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రూ. 2,500ల నుంచి రూ. 3000ల వరకూ ఉండే ఈ డివైజ్ ఇప్పుడు రూ. ఐదువేలనుంచి రూ. ఆరువేలకు పెంచేశారని వాపోయారు. వ్యాపారులు చాలామంది వాటిని బ్లాక్‌లో పెట్టి తమనుంచి ఎక్కువ గుంజేయాలని యోచిస్తున్నారని తెలిపారు.

రోజుకో నిబంధనలతో తమ జీవితాలతో ఆడుకోవడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే అరకొర కమీషన్ల తో నెట్టుకొస్తున్నామని, ఒక్కసారిగా సర్వీసులు నిలుపుదల చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు మొరపెట్టుకుంటున్నారు. అధికారులు చొరవ తీసుకుని బయోమెట్రికడివైజ్‌లు కొనుగోలు చేసి తమకు అప్పగించాలని కోరుతున్నారు.

బయోమెట్రిక్ ఏర్పాటుకు గడువు ఈ నెల 27

ఈ నెల 27వ తేదీలోగా బయోమెట్రిక్ యంత్రాలు మీసేవ కేంద్రాల్లో ఏర్పాటు చేయకపోతే శాశ్వతంగా వాటిని నిలుపుదల చేస్తామని సంబంధిత అధికారులు గడువు విధించారు. యంత్రాలు దొరకక, కొంతమంది అధిక ధరలకు కొనుగోలు చేయలేక కొందరు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి తిరిగి సేవలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.



అలమండలో నిలిపివేసిన మీసేవకేంద్రం

బయోమెట్రిక్ తప్పనిసరి

మీ సేవ కేంద్రాలలో బయోమెట్రిక్ పరికరం తప్పనిసరిగా ఉండాలి. లేని వాటికి సర్వీసులు నిలుపుదల చేశాం. ఐదునిమిషాల్లో పాస్‌బుక్ మంజూరు నిమత్తం బయోమెట్రిక్ విధిగా ఉండాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీనాటికి బయోమెట్రిక్ లేకపోతే శాశ్వతంగా కేంద్రాలు రద్దుచేస్తాం.

– ఎస్.పైడిపునాయుడు, మీ సేవల మేనేజర్

గిరిసీమల్లో రహదారిద్ర్యం

మొదటి పేజీ తరువాయి

మిగిలిపోతున్నారు. నెలకోసారి నిత్యవసర సరుకులు కొనుగోలు చేసుకునేందుకు కొండలు గుట్టలు ఎక్కిదిగి కిలోమీటర్ల దూరం నడిచి అవస్థలు పడుతున్నారు. సాలూరు నియోజకవర్గంలోని పలుగ్రామాలకు రహదారులకు ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేశారు. ఆ పనులు సైతం పూర్తికాలేదు. మెంటాడ మండలంలో రూ. 4కోట్లతో జగన్నాథపురం, రెడ్డివానివలస, గజంగుడ్డివలస, మూలపాడు గ్రామాలకు ఈ ఏడాది మట్టిరోడ్ల నిర్మాణం చేపట్టారు. సోషల్ ఆడిట్‌లో పలు అవకతవకలు జరిగినట్టు గుర్తించడంతో పనులు నిలిచిపోయాయి. మక్కువ మండలంలో రూ.35కోట్ల రూపాయలతో 11 గ్రామాలకు రహదారులు మంజూరయ్యాయి. మూలవలస నుంచి కంజుపాక గ్రామానికి నిధులు మంజూరైనా అటవీశాఖ అడ్డంకులు కారణంగా పనులు నిలిచిపోయాయి. బాగుజోల నుంచి చిలకమెండంగి రోడ్డు పూర్తిగా రాళ్లు తేలి కనిపిస్తోంది.

సాలూరు మండలంలోని పట్టుచెన్నేరు, పగలుచెన్నేరు, డెన్సరాయి, సంపంగిపాడు, కొదమ, జిల్లేడువలస తదితర గిరిశిఖర గ్రామాలకు ఇప్పటికీ రహదారి సౌకర్యం లేదు. మైదానప్రాంతంలోని పంచాయతీ కేంద్రమైన అన్నంరాజువలస గ్రామానికి, తోణాం పంచాయతీ మెట్టవలస, కొత్తవలస పంచాయతీలోని బుట్టిగానివలస, మరిపల్లి పంచాయతీలోని గడివలస ఇలా చాలా గ్రామాలకు వెళ్లాలంటే నరకమే.

చందాలతో రోడ్ల నిర్మాణం

అధికారులు, పాలకుల మీద నమ్మకం సన్నగిల్లి సాలూరు మండలంలోని పట్టుచెన్నేరు, పగలుచెన్నేరు గ్రామాల ప్రజలు ఇంటింటికీ చందాలు వేసుకుని, శ్రమదానం చేసి, వసూలైనసొమ్మును ఖర్చుచేసి రోడ్డును వేయించుకున్నారు. రూ. 49 లక్షలతో సాలూరు మండలం పసుపువానివలస నుంచి లోవవలసకు 1.2 కిమీ తారు రోడ్డు వేశారు. గ్రామానికి అర కిలోమీటరు దూరంలో పనులు నిలిపేశారు. పెదపథం పంచాయతీ దుక్కడవలస సమీపంలోని తామరకొండ వైపునకు 40 లక్షలతో సుమారు 800 మీటర్ల



బురద గుంటను తలపిస్తున్న రహదారి

తారు రోడ్డు వేశారు.

కొండ నుంచి కూతవేటు దూరంలోనున్న దుక్కడవలస గ్రామానికి రోడ్డు వేయలేదు. కొత్తవలస పంచాయతీలోని సుంకరిబంద చెరువుకు కంకర రోడ్డును ఐటీడీఏ నిధులతో వేశారు. పక్కనేవున్న బుట్టిగానివలసకు రోడ్డు వేయకపోవడం గమనార్హం. మక్కువ మండలంలోని మెండంగి, చిలకమెండంగి, బాగుజోల, బీరమాసి గ్రామాలకు చెందిన గిరిజనులు మైదాన ప్రాంతాలకు దూరంగా కొండల సమీపంలో నివశిస్తున్నారు. ఆయా గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవు. కరకవలస గ్రామం నుంచి సుమారు 10 కిమీ దూరంలోవున్న మారిక గ్రామం వెళ్లాలంటే రాళ్లు–రప్పలు, ముళ్లు–తుప్పలు మధ్య మూడుకొండలు ఎక్కిదిగాల్సిందే.

ఊటనీరే ఆధారం

అడవితల్లిని నమ్ముకుంటూ కొండపోడు సాగుచేసుకొని తిండిగింజలు పండించుకుంటూ, మిగిలిన పంటలను విక్రయించి జీవనం సాగిస్తున్నారు. గ్రామాలకు సరైన రహదారి, తాగునీరు సౌకర్యాలు లేకపోవడంతో కొండ ఊటనీటితోనే సరిపుచ్చుకుంటున్నారు. రహదారి లేక వారు పండించిన పంటలు సకాలంలో విక్రయించలేకపోతున్నారు. వారి నిస్సహాయతను అనుకూలంగా మార్చుకుని వారి కష్టాన్ని వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో వైద్యం సకాలంలో అందకపోవడంతో పలువురు గిరిజనులు మృత్యువాతపడుతున్నారు. అలాగే విద్య సక్రమంగా అందకపోవడంతో చిన్నారులు బాల్యంలోనే కొండపోడు బాట పట్టాల్సిన దుస్థితి దాపురించింది. రేషన్‌సరుకులు కావాలన్నా... మండలకేంద్రాలకు రావాలన్నా... పండించిన పంటలు విక్రయించాలన్నా... ప్రతిచిన్న పనికి, పెద్దపనికి కొండలుదిగి కాలినడకన రావాలిందే తప్ప వాహనాల రాకపోకలకు అనువుగా లేని రోడ్లు వారివి. నిత్యం తలపై బరువులు మోసుకుంటూ కొండలుదిగి, ఎక్కి గ్రామాలకు చేరుకునేందుకు సాహసమే చేయాల్సి రావడంతో 40ఏళ్లకే గిరిజనులు వృద్ధులుగా మారిపోతున్నారు. చాలా గ్రామాలకు ఇప్పటికీ 108 వాహనాలు వెళ్లవు. దీనితో రోగులను డోలీ కట్టి ఆసుపత్రులకు తరలిస్తారు.

WALK-IN-INTERVIEW
నూతనంగా వెలువడిన GST చట్టం గురించి వినియోగదారులకు సరియైన దిశానిర్దేశం చేయుటకు స్థాపించబడిన మా కన్సల్టెన్సీకి ఈ దిగువ తెల్పిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
ACCOUNTANT M/F : Tally, M.S.Office నందు అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత.
RECEPTIONIST M/F : ఇంగ్లీష్ & తెలుగు భాషలందు పరిజ్ఞానం కలిగి ఉండవలెను.
INTERVIEW : తే॥ 26, 27 నందు ఉ॥ 10గం॥ నుండి సా॥ 5గం॥లోపల Hotel Mayura, Near RTC కాంప్లెక్స్, విజయనగరం నందు హాజరుకాగలరు.
★ ఆసక్తిగల అభ్యర్థులకు GST ట్రైనింగ్ ఇవ్వబడును
JUST GST CONSULTANCY
Accounts - Returns - Book Keeping
Near కమర్షియల్ టాక్స్ ఆఫీస్, విజయనగరం. Cell: 9014168971

ఆర్మ్‌డ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి దర్బార్

● ఎస్పీ పాలరాజు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పాలరాజు



హాజరైన ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది

విజయనగరం టౌన్: జిల్లాలో పని చేస్తున్న ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ రీత్యా ఉన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్పీ పాలరాజు పేర్కొన్నారు. ఆర్మ్‌డ్ సిబ్బంది సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బందితో బుధవారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది ఉద్యోగ రీత్యా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. వాటి పట్ల సానుకూలంగా స్పందించి, పలు సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించి, అమలు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ, ఏఆర్‌డీఎస్పీ ఎస్.హనుమంతు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు ఎస్‌వి.అప్పారావు, గురునాథరావు, శ్రీహరిరావు, రామకృష్ణ, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్‌విఆర్.సింహాచలం (రామా), పలువురు ఏఆర్ ఆర్‌ఎస్‌ఐలు, ఏఆర్ ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలు...

- దూర ప్రాంతాలకు సబ్‌జైల్, సెంట్రల్ జైల్ నుంచి ముద్దాయిలను విచారణ నిమిత్తం వివిధ కోర్టులలో హాజరు పర్చేందుకు తీసుకుని వెళ్లడం, మళ్లీ వారిని ఆయా జైళ్లకు అప్పగించడం వల్ల సిబ్బంది శారీరకంగానూ, భద్రత దృష్ట్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.
- జిల్లాలో పని చేస్తున్న పోలీసు సిబ్బందిలో ఇప్పటికే 30 శాతం తక్కువగా ఉన్నారని, వివిధ విభాగాలకు మాత్రం 100 శాతం డిప్యుటేషన్‌పై వెళ్లే అవకాశం ఇది వరకే కల్పించడం వల్ల ఉద్యోగ రీత్యా సిబ్బందిపై అదనపు భారం పడుతుందని, ఉద్యోగ రీత్యా కొంత ఒత్తిడి ఉందన్నారు.
- కొన్ని చోట్ల గార్డు డ్యూటీలు నిర్వహించే సిబ్బంది నిద్రించేందుకు కనీస మౌలిక సదుపాయాలు లేనట్లుగా సిబ్బంది ఎస్పీకి తెలిపారు. –నిరుపయోగంగా, నివాస యోగ్యంగా లేని ఇళ్లను సిబ్బందికి కేటాయించడం వల్ల తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇంటి అద్దె అలవెన్సు పొందే సౌకర్యాన్ని కోల్పోతున్నట్లు చెప్పారు.
- ఎస్కార్ట్ వాహనాలు స్థితి సక్రమంగా ఉండే విధంగా చూడాలని, వీఐపీ వాహనాలతో వేగంగా వెళ్లే సమయాల్లో ఎస్కార్ట్ వాహనాల సామర్థ్యం బాగోలేదని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు.
- పై సమస్యలపై స్పందించిన ఎస్పీ అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది, ఏఆర్ హెచ్‌సీలు, ఏఆర్ ఎస్‌ఐలకు విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక డార్మిటరీలను త్వరలో నిర్మించనున్నట్లుగా ఎస్పీ తెలిపారు.

సారా స్వాధీనం

పార్వతీపురం టౌన్: అక్రమంగా తరలిస్తున్న 40 లీటర్ల సారాను పార్వతీపురం ఎక్సైజ్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ ఆదేశాలమేరకు సీఐ ఎ.ఎస్.దొర తన సిబ్బందితో కొత్తవలస వద్ద సోదాలు చేస్తుండగా కొత్తవలసకు చెందిన మెండంగి రవి అక్రమంగా రబ్బరు ట్యూబ్‌లో తరలిస్తున్న 40 లీటర్ల నాటు సారాతో పట్టుబడ్డాడు. సారాను పట్టణానికి చెందిన రాగోలు శంకరరావుకు అందజేయడానికి తరలిస్తున్నట్టు రవి తెలిపాడు. కొమరాడ మండలం కల్లికోట గ్రామానికి చెందిన పట్నాన వినోద్ అక్రమంగా 15 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు.

దొంగతనం కేసులో నేరస్తుడు అరెస్టు

విజయనగరం టౌన్: ఇటీవలి కాలంలో పట్టణంలోని దాసన్నపేట, పెద్దపల్లి వీధిలో పలు దొంగతనాలకు పాల్పడిన యడ్ల రామచంద్రరావును కొత్తపేట నీళ్లట్యాంకు వద్ద అరెస్టు చేసినట్లు టూటౌన్ ఎస్‌ఐ వి.అశోక్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగలో గంజాయి విక్రయిస్తున్న వి.సత్యవతిని పట్టుకుని బుధవారం అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ నరసింహమూర్తి పేర్కొన్నారు. సుమారు 300 గ్రాముల గంజాయిని స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. గాజుల రేగలో కొంతమందికి గంజాయి సరఫరా చేస్తుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాలికపై లైంగిక దాడి

గంట్యాడ(గజపతినగరం): కుమార్తెను ఆడించేందుకు వచ్చిన తొమ్మిదేళ్ల బాలికపై మద్యం మత్తులో ఉన్న కామాంధుడు కానూరి శ్రీను లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలి తల్లి బి.లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అందిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ పి.నారాయణరావు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే...మండలంలోని కె.వెలగాడ గ్రామానికి చెందిన బాలిక సమీపంలో ఉన్న శ్రీను ఇంటికి కుమార్తెను ఆడించేందుకు ఆదివారం వెళ్లింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న శ్రీను బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టాడు. ఈ ఘటనపై ఎటూ తేల్చుకోలేని తల్లి ఆలస్యంగా మంగళవారం పోలీసులను ఆశ్రయించింది. బుధవారం కేసు పెట్టడంతో సీఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ పి.నారాయణరావు కేసు నమోదు చేశారు. బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. సీఐ కేసు విచారిస్తున్నారు.

లోగిశలో ఇసుక నిల్వలు సీజ్



సాక్షి ఎఫెక్ట్..

లోగిశ గ్రామంలో ఇసుక నిల్వలు సీజ్ చేసిన ఎస్‌ఐ వరప్రసాద్

గజపతినగరం రూరల్: నాలుగు రోజులుగా 'ఇసుక దోపిడీలు, అక్రమ దందాలు, రేటు మారలే...' అన్న శీర్షికలతో సాక్షిలో ప్రచురితమైన వరుస కథనాలపై పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించారు. లోగిశలో బుధవారం పర్యటించి పలుచోట్ల దాడులు చేశారు. ఇసుక నిల్వలను ఎస్‌ఐ పి.వరప్రసాద్ దాడి చేసి సీజ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ గ్రామంలో ఉన్న ఇసుక రీచ్‌ను పరిశీలించి అక్రమాల దందాపై ఆరా తీశారు. బుధవారం ఎస్‌ఐ పర్యటించి ఇసుక అక్రమ రవాణాపై హెచ్చరించారు. లోగిశలో ఇళ్లు, కల్లాలు, తోటల్లో నిల్వ చేసిన అక్రమ ఇసుకను వీఆర్‌ఓ సమక్షంలో సీజ్ చేశారు. తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చారు.

జూదరులు అరెస్ట్

గుర్ల(చీపురుపల్లి): మండలంలోని లవిడాం గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ సంభాన రవి బుధవార తెలిపారు. లవిడాం పరిసర గ్రామాలకు చెందిన కొందరు రోజూ లవిడాం గ్రామంలో ఉన్న మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి దాడులు చేశామని చెప్పారు. దాడుల్లో ఎనిమిది మంది పట్టుబడ్డారని, రూ.12,590లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దాడుల్లో సిబ్బంది పాల్గొన్నట్టు చెప్పారు.

మెంటాడ: మెంటాడ దిగువ వీధిలో పేకాట ఆడుతున్న శిబిరంపై ఆండ్ర ఎస్‌ఐ ఎస్.భాస్కరరావు, సిబ్బంది తమకు అందిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం మాటు వేసి దాడి చేశారు. పేకాట ఆట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1460 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కొమరాడ: మండలంలోని విక్రంపురం గ్రామానికి చెందిన 11మంది పేకటరాయళ్లను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ దిన్‌కర్ తెలిపారు. గ్రామంలో పేకాట ఆడుతున్నా శిబిరాలపై దాడులు నిర్వహించి 11మందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.2140 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుట్కాలు పట్టివేత

సీతానగరం (పార్వతీపురం): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రాత్రి ఎస్‌ఐ డి.సాయికృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు కిరాణ దుకాణాల్లో దాడులు నిర్వహించారు. బూర్జలో పి.శ్రీనివాసరావు కిరాణ దుకాణంలో ఖైనీలు విక్రయిస్తుండగా సోదాలు చేసి పట్టుకున్నట్టు ఎస్‌ఐ చెప్పారు. ఎక్కడైనా నిషేధిత వస్తువులు, గుట్కాలు, ఖైనీలు విక్రయాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'పీసీబీ' మట్టి వినాయక ప్రతిమల పంపిణీ నేడు

శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో పంపిణీ

విజయనగరం అర్బన్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను గురువారం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలోని వివిధ ప్రాంతాలలో పంపిణీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ప్రాంతీయ కార్యాలయ ఇంజనీర్ టి.సుదర్శనం బుధవారం తెలిపారు. కార్యాలయం పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రధాన పట్టణాలలో 12 వేల ప్రతిమలు పంపాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పంపిణీ కార్యక్రమ నిర్వహణానికి వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు ప్రతిమల పంపిణీ చేసే ప్రాంతాలలో విజయనగరం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, కలెక్టరేట్ కార్యాలయం, రింగ్‌రోడ్డు రైతుబజారు, మూడులాంతర్ల జంక్షన్, బొబ్బిలిలో ఆర్టీసీ కాంప్లెక్స్, చీపురుపల్లిలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఉన్నాయని తెలిపారు. అదే విధంగా శ్రీకాకుళం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, ఏడు రోడ్ల కూడలి, మున్సిపల్ కార్యాలయం ఎదుట, చిలకపాలెం జంక్షన్ ప్రాంతాలలో పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు.

తప్పిన పెను ప్రమాదం

● ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్
● రెండు వాహనాల పాక్షిక ధ్వంసం



డివైడర్‌ను ఢీకున్న ఆర్టీసీ బస్సు

విజయనగరం టౌన్: సాలూరు నుంచి విశాఖపట్టణం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం విజయనగరం ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌కి మరో రెండు నిమషాల్లో చేరుకుంటుందనగా, స్థానిక మెసానిక్ టెంపుల్ వద్ద బస్సు బ్రేక్ ఫెయిలైంది. దీంతో డ్రైవర్ బస్సును నిలువరించేందుకు తీవ్ర ప్రయత్నం చేశాడు. అంతవరకూ జనసంచారం ఎక్కువగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతం కావడంతో కాస్త తగ్గుముఖం పట్టింది. దీంతో ఆర్టీసీ డ్రైవర్ ఎదురుగా ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి బస్సును నిలువరించాడు. పక్క నుంచి వస్తున్న ఎడమ వైపు నుంచి వస్తున్న కారు, కుడివైపు నుంచి వస్తున్న కారు, దాని వెనుక నుంచి వస్తున్న టాటా ఏస్‌ను ఢీకొని వెళ్లిపోయింది. దీంతో వాటి చివరి భాగాలు పూర్తిగా పాడయ్యాయి. బ్రేకులు ఫెయిలవ్వడంతో ప్రమాదం సంభవించిందని, చేసేది లేక డివైడర్‌కు అతితక్కువ వేగంతో ఢీకొనాల్సి వచ్చిందని డ్రైవర్ తెలిపాడు. అయితే ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు, రోడ్డుపై ప్రజలు, వాహనచోదకులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్ ఎస్‌ఐ వాసుదేవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

దత్తిరాజేరు(గజపతినగరం): మండలంలోని ఎం.లింగాలవలస గ్రామానికి చెందిన శనపతి పరిశినాయుడు(51)పాము కాటుకు గురై బుధవారం సాయంత్రం మృతి చెందినట్లు గ్రామ సర్పంచ్ మజ్జి అప్పలనాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం...ఇంటి పనులు చేస్తుండగా పాము కాటు వేయడంతో వెంటనే 108 సహకారంతో గజపతిగనరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు ఆడపిల్లలు ఆసుపత్రి వద్ద కన్నీరుమున్నీరై విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నేతే టి వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్థోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

పట్టణంలోని పలు బ్యూటీ సెంటర్లు, జిమ్‌లు

శ్రీ బ్యూటీ క్లినిక్	9059542106
అక్షయ బ్యూటీ క్లినిక్	9441158843
ఆకర్షణ ఒబెసిటీ బ్యూటీ క్లినిక్	9848613188
పూనమ్ బ్యూటీ క్లినిక్	6441149204
రమాస్ బ్యూటీ క్లినిక్	7386789334
క్రేజీ బ్యూటీ పార్లర్ (మెన్స్)	9440311174
అనూశ్రీ బ్యూటీ క్లినిక్	9885532341
గగన్ జిమ్ (లేడీస్)	7032494019
జెకె బ్యూటీ క్లినిక్	9849810996
చందన్ హెర్బల్ బ్యూటీ క్లినిక్	08922-233839
ఫెయిర్ స్పా	8099998406
అమృత బ్యూటీ అండ్ స్మైలింగ్	9490139994
స్వాతీస్ బ్యూటీ క్లినిక్	8347068470
లాలిత్యా బ్యూటీ క్లినిక్	9392394079
శ్రీ సిద్దాస్ బ్యూటీ క్లినిక్	9290013265
గాయత్రీ బ్యూటీ పార్లర్	9966628176
నేహాస్ బ్యూటీపార్లర్	9885729832
శ్రీ దుర్గా బ్యూటీకేర్	9949150215
స్నిగ్ధ హెర్బల్ బ్యూటీపార్లర్	7396331787
మేఘనాస్ బ్యూటీక్లినిక్	9966622556
షేర్ జీనియస్	08922-221394
ఆక్వా మల్టీ జిమ్	9703959909
స్లిమ్ జిమ్	08922-225454
బాడీలైన్ జిమ్	08922-551180

ఆస్పత్రి ఫోన్ నెంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నెంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి-	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346
తిరుమల ఆస్పత్రి	08922-232626
ఇందిరనర్సింగ్‌హోమ్	9440070879
దంత వైద్యులు కామేష్	9440074890
జెసీస్కాన్ డయోగ్నోస్టిక్స్	9390028859

మిమ్స్ సమాచారం

- మిమ్స్ జనరల్ అసుపత్రిలో అందించే సూపర్ స్పెషాలిటీ వైద్యసేవల వివరాలు ఇలా ఉన్నాయి.
- డాక్టర్ ఎన్.రవికుమార్–యూరాలజీ–ప్రతిరోజు అందుబాటులో ఉంటారు
- డాక్టర్ ఎం.శ్రీనివాసరావు–పీడియాట్రిక్ సర్జన్–ప్రతి శుక్రవారం
- డాక్టర్ జగన్నాధరాజు–కార్డియాలజీ–ప్రతి బుధవారం
- డాక్టర్ బి.అనిల్‌కుమార్–కార్డియాలజీ–ప్రతిరోజు అందుబాటులో ఉంటారు
- డాక్టర్ పి.శ్రీరామ్‌నవీన్–నెఫ్రాలజీ–ప్రతి గురువారం
- డాక్టర్ ఏ.కుమార్–నెఫ్రాలజీ– సోమ, బుధ, శుక్రవారాల్లో అందుటులో ఉంటారు
- డాక్టర్ బి.దేవుడుబాబు–న్యూరోసర్జన్–ప్రతి బుధవారం
- డాక్టర్ మొహమ్మద్ అక్బర్–గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్–ప్రతి గురువారం
- డాక్టర్ ఐ.నరేష్‌కుమార్–గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్– ప్రతిరోజు అందుబాటులో ఉంటారు
- డాక్టర్ సాయి సునీల్‌కిషోర్–ప్రతి శుక్రవారం

విద్యుత్ శాఖ

ఎస్ఈ	227036, 226327, 9440812447
డిఈ (టెక్నికల్)	224291, 9440812448
డిఈ (విజయనగరం)	222150, 226020, 9440812449
ఎడిఈ (విజయనగరం)	226929, 9440812455
ఏఈ (విజయనగరం)	9440812450
ఇఆర్‌ఓ (విజయనగరం)	224135,
విటి.అగ్రహారం సబ్ స్టేషన్	255643
సెక్షన్ ఆఫీసర్ విటి.అగ్రహారం	255843
కంట్రోల్ రూమ్	222943
బంక్ నెం.1	226944
బంక్ నెం.2	226945
బంక్ నెం.3	226946
బంక్ నెం.4	226947
కాల్ సెంటర్	155333

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి. - నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
34.4 °	25.5 °

నేడు : అడపాదడపా వానపడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం హాయిగా, మధ్యాహ్నం అనుకూలంగా ఉండవచ్చు. గరిష్టం 31డి. కనిష్టం: 25డి.

రేపు : తేలికపాటి వాన పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం ఒత్తిడిగా, మధ్యాహ్నం ఉక్కపోతగా ఉండ వచ్చు. గరిష్టం 31 డి. కనిష్టం: 25డి.

శనివారం: ఓ మాదిరి వాన పడవచ్చు. ఆకాశం మేఘా వృతమై ఉదయం కాస్త వేడిగా, మధ్యాహ్నం అనుకూలం గా ఉండవచ్చు. గరిష్టం: 30డి. కనిష్టం:26డి.

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
అపదసమయంలో	108
బాలలసంరక్షణకోసం	1098
ఫైర్	101

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 92	రూ. 154	రూ. 164

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	362–00
విజయనగరం	366–00
శ్రీకాకుళం	366–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	29,650
బంగారం (22సి. 10గ్రా)	27,200
వెండి కిలో	39,100

మీ కోసం

గంట్యాడలో మత్స్యకార బాలుర గురుకులం

విజయనగరం కంటోన్మెంట్: గంట్యాడ మండల కేంద్రంలో మత్స్యకార బాలుర గురుకుల విద్యాలయాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్లు బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్ కె. గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ విద్యాసంస్థ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లిష్ మీడియంలో ఈ ఏడాది 5, 6 తరగతుల్లో ప్రవేశాలకు మత్స్యకార బాలుర నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నెల్లిమర్ల గురకుల పాఠశాల నుంచి దరఖాస్తులు తీసుకుని పూర్తిచేసి ఈ నెల 30లోగా అదే పాఠశాలలో అందించాలని సూచిం చారు. మరిన్ని వివరాలకు 98665 59616 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ గ్రీవెన్స్‌సెల్‌కు 11 ఫిర్యాదులు

విజయనగరం మున్సిపాలిటీ: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంలో భాగంగా బుధవారం స్థానిక దాసన్నపేట విద్యుత్ భవనం ఆవరణలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు 11 ఫిర్యాదులు అందాయి. ఏపీఈపీడీసీఎల్ విజయనగరం ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎన్.గంగాధర్ అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ
రూ.50 గదులు	–	7 ఖాళీ
రూ.100 గదులు	–	15 ఖాళీ
రూ.500 గదులు	–	5 ఖాళీ

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ
వసంతోత్సవం	–	150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక టంగుటూరి

● ఘనంగా ప్రకాశం పంతులు జయంతి



మున్సిపాలిటీ: టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

విజయనగరం మున్సిపాలిటీ:

టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకలాంటి వారని బీజేపీ నాయకుడు బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి అన్నారు. తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక భాష్యం పాఠశాలలో టంగుటూరి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేకాంధ్ర సాధనలో ప్రకాశం పంతులు కీలక పాత్ర పోషించారన్నారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకికి ఎదురొడ్డి నిలబడిన ధీరోదాత్తుడని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర తొలి అవతరణ దినోత్సవంలో రెండువేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టారన్నారు. తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, విజయవాడలోని కృష్ణా బ్యారేజీలు ఆయన హయాంలోనే ఏర్పడ్డాయన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, డీవీఎల్ నాగేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా ..

విజయనగరం అర్బన్: పట్టణంలోని వీటీ అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు టంగుటూరి అక్షర రూపంలో ఏర్పడ్డారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీకెదురుగా గుండె పెట్టిన 'ఆంధ్రకేసరి' ధైర్యశాలిగా పేరుతెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులురాలు ఎ.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అర్బన్: 'ఆంధ్రకేసరి' అక్షర ఆకృతిలో విద్యార్థులు

లక్ష్యంతో చదవాలి

● తిరుమల నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగమల్లి



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాగమల్లి, తదితరులు

విజయనగరం టౌన్:

లక్ష్యం నిర్ధేశించుకుని చదవితే ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని తిరుమల నర్సింగ కళాశాల ప్రిన్సిపల్ నాగమల్లి తెలిపారు. లిఫ్టింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జొన్నగుడ్డి పురపాలక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో ప్రతిఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలతో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. సంస్థ ఉపాధ్యక్షుడు ఎస్.అచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు పట్టణంలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. సంస్థ అధ్యక్షుడు కంది గౌరీకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, సభ్యులు కిరణ్, జ్యోత్స్న, శ్రీదేవీకష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.



సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విజయనగరం టౌన్: నేటితరం సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని శ్రీవారి సేవాసంఘ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. డిమ్స్ కంప్యూటర్స్ 24వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం స్థానిక గురజాడ అప్పారావు రోడ్డులో ఉన్న సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. బట్టీ చదువులకు స్వస్తి పలకాలని సూచించారు. సంస్థ అధ్యక్షుడు కేఎస్‌బీకే రాజు మాట్లాడుతూ, సెల్‌ఫోన్ వినియోగం తగ్గించి, విద్య, భవిష్యత్‌పై దృష్టి సారించాలన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యారుథలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న సత్యనారాయణ

'పర్యావరణ పరిరక్షణకు కృషి'

విజయనగరం ఫోర్ట్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ వీఎస్ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక అలకానందకాలనీలో మాజీ వాయు సైనికుల ఆధ్వర్యంలో ఇంటింటా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలవల్ల పర్యావరణానికి హాని కలుగుతుంతన్నారు. కార్యక్రమంలో మాజీ వాయు సైనికుల సంఘ నాయకులు బి. రామకృష్ణారావు, హనుమంతురావు, వైకుంటరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



మట్టివినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రసాద్





సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9951602843

సాక్షి క్లాసిఫైడ్స్





HOTEL MANAGEMENT COURSE

■ మీరు 10th/ఇంటర్ పాస్/ఫెయిల్! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, Vizag. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]



PLOTS FOR SALE



■ విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీనందు ఇండివిడ్యువల్ & డ్యూప్లెక్స్ ఇల్లు అమ్మకముకలదు. 2 BHK Starts from 18.99 Lakhs 90, 167, 200 ఖాళీస్థలం కలవు. 9704106467, 9542653111 [S- 604699]

R/E WANTED

■ 2 To 5 Acres Wanted in Bhogapuram, Kongavanipalem or Nearby for Ashram School. 8374998998, shivaneel@gmail.com [H-691463]



BUSINESS OFFER

■ శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్: తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

ASTROLOGY



■ శ్రీసాయి విజయదుర్గా జ్యోతిషాలయం (వర్మగారు) జ్యోతిషాలయం. వాస్తు సాముద్రికము, సంఖ్యాశాస్త్రం ద్వారా మీ సంపూర్ణ భవిష్యత్ చెప్పగల గొప్ప ప్రతిభావంతులు. విద్యా, ఉద్యోగం, వివాహం, సంతానం, వాస్తు మొదలగు దోషాలకు నివారణోపాయంకలదు. మీ జాతక పేరురీత్యా లక్కీరత్నాలు చెప్పగలరు. KLK రెసిడెన్సీ, 201, పాల్‌నగర్, 7వలైన్, VZM. 9848756941, 9701816658 [S - 608608]

GOLD LOANS



■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]



■ ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ వైజాగ్, అనకాపల్లిలో ప్రారంభించిన మా ఆఫీలో జాబ్ చేయుటకు (స్త్రీ/పు)కావలెను. Age : 18 to 35, Qlf.: 7th to డిగ్రీ + ITI (P/F) 63 మంది స్టాఫ్ కావలెను. ఫ్రీరూం కలదు. 94930 23225, 99857 37011 [V- 5602]

■ మహబూబ్‌నగర్ జిల్లాలో క్వారీ వద్ద రాళ్ళు కొట్టే పనికి మగవారు 40 మంది & రాళ్ళ తట్టలు మోయుటకు స్త్రీలు 20 మంది కావలెను. మేస్త్రీలు, పనికి మనుషులను పంపించేవారు సంప్రదించగలరు. వైజాగ్. 81216 15914 [V- 596935]

■ Wanted Christian Home Parents for a Boy's Home at Arilova, Vizag. Parents to take care of 7-10 boys. Attractive salary, free accommodation, food etc. Qualification : Inter above. Age 30-45 yrs. Send Resume : ashreyacharity@gmail.com. contact : 98497 71355, 98498 29107, 91773 54543. [V- 596812]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట

ఉలవ సాగు ఎంతో బాగు



సాగులో ఉన్న ఉలవ పంట

- వరికి ప్రత్యామ్నాయం..
- ప్రస్తుత వాతావరణం అనుకూలం
- సీనియర్ శాస్త్రవేత్త టీఎస్ఎస్‌కే పాత్రో

విజయనగరం ఫోర్ట్:

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాన పంటలకు ప్రత్యామ్నాయంగా ఉలవ పంటను వేసుకోవడం ఉత్తమమని వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త టీఎస్ఎస్‌కే పాత్రో తెలిపారు. ప్రస్తుత వాతావరణం ఉలవ పంటకు అనుకూలమని చెప్పారు. ఈ నేపథ్యంలో సాగుకు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు.

నేలలు: చల్కా, ఎర్ర, నల్లరేగిడి, నేలలు అనుకూలం. మురునీరు నిల్వ ఉండే నేలలు పనికిరావు.

విత్తనశుద్ధి: కిలో విత్తానానికి గ్రాము కార్బండజిమ్ మందు చొప్పన కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తన రకాలు:

పీడీఎం1: ఈ రకం పంట కాలం 105 రోజులు. ఎకరానికి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు బూడిద తెలుపు రంగులో ఉంటాయి.

పీజెడ్ఎం-1: ఈరకం పంటకాలం 90 నుంచి 95 రోజులు. ఎకరానికి 6 క్వింటాల్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు నలుపు రంగులో ఉంటాయి.

సీహెచ్‌జీ-62: ఈరకం పంట కాలం 85 రోజులు. ఎకరానికి 6 నుంచి ఆరున్నర క్వింటాల్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు నలుపు రంగులో ఉంటాయి

సీహెచ్‌జీ-9: ఈ రకం పంటకాలం 90 నుంచి 100 రోజులు. ఎకరానికి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గింజలు బూడిద తెలుపు రంగులో ఉంటాయి పల్లాకు తెగులును తట్టుకుట్టుంది.

నేల తయారీ: ఖరీఫ్‌లో మొదటి పంట కోసిన తర్వాత తగినంత తేమను చూసుకుని , భూమిని నాగిలితో ఒకసారి, గొర్రుతో రెండు సార్లు మెత్తగా దున్ని నేలను తయారు చేసుకోవాలి.

విత్తనం, విత్తేదూరం: గొర్రుతో వరుసులలో విత్తే పద్ధతిలో ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనం అవసరం. ఎద జల్లే పద్ధతితో 12 నుంచి 15 కిలోల విత్తనం సరిపోతుంది. వరుసల మధ్య 30 సెం.మీ, మొక్కల మధ్య 10 సెం.మీ దూరం పాటించాలి.

ఎరువులు: ఎకరాకు 4 కిలోల నత్రజని, 10 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను ఆఖరి దుక్కిలో విత్తే ముందు వేసుకోవాలి.

అంతరకృషి: విత్తిన 25 నుంచి 30 రోజుల మధ్య నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు గొప్పు చేసి కలుపు నివారణ చేసుకోవాలి.

సస్యరక్షణ:

కాయతొలుచుపురుగు: ఈ పురుగు పూత మరియు పిందె ఏర్పడే సమయంలో పంటకు నష్టం కలుగుజేస్తుంది. దీని నివారణకు లీటర్ నీటిలో రెండు ఎం.ఎల్ ఎండోసల్ఫాన్ కలిపి పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: వాతావరణంలో అధిక తేమ ఉండి రాత్రి, పగటి ఉష్ణోగ్రతలలో ఎక్కువ వ్యత్యాసం ఉన్నప్పుడు ఈ తెగులు ఆశిస్తుంది. దీని నివారణకు లీటరు నీటికి గ్రాము కార్బండజిమ్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

బిందు, తుంపర సేద్యంతో ప్రయోజనం

- ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మన్మధరావు



బిందుసేద్యం యూనిట్ పనితీరుపై అవగాహన కల్పిస్తున్న అధికారుల బృందం

శృంగవరపుకోట రూరల్: బిందు, తుంపర విధానం రైతులకు ఎంతో ప్రయోజనకరమని, నీటితో పాటు ఎరువులు కూడా పంపవచ్చని ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.మన్మధరావు అన్నారు. మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురంలో బిందు సేద్యం వల్ల కలిగే ప్రయోజనాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిందు సేద్యం వల్ల సాగునీటి ఆదా, భూగర్భ వనరుల పొదుపు, అధిక పంట దిగుబడులు, కరెంటు ఆదా వంటి లాభాలు ఉంటాయన్నారు. ఈ విధానం మామిడి, ఆయిల్‌పాం, సపోట, జామ, చెరుకు, పత్తి, మల్బరీ, కూరగాయల పంటల సాగుకు అనుకూలమని చెప్పారు. తుంపర విధానం వేరుశెనగ, గడ్డి, పప్పుధాన్యాల పంటలకు అనుకూలమని తెలిపారు. బిందు సేద్యం పరికరాలను చిన్న రైతులకు 100 శాతం రాయితీ.. సన్నకారు రైతులకు 90 శాతం.. మధ్య తరగతి రైతులకు 70 శాతం, పెద్ద రైతులకు 50 శాతం రాయితీపై సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. అలాగే తుంపర సేద్య పరికరాలను 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఈ శ్రీనివాస్, హర్షవర్ధన్, గణేష్, ఎంఐఏఓ నరసింహరావు, సత్య, జైన్ కంపెనీ ప్రతినిధి దశరథరెడ్డి, ఎఫ్‌సీఓ రమణ పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓగా వెంకటరావు

విజయనగరం ఫోర్ట్: ఎట్టకేలకు జిల్లా పరిషత్‌కు సీఈఓ (ముఖ్య కార్యానిర్వహణాధికారి)ను ప్రభుత్వం నియమించింది. విజయనగరం జిల్లా పరిషత్ సీఈఓగా డి.వెంటకరావును నియమిస్తు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట ఎక్సటెన్షన్ ట్రైనింగ్ సెంటర్ (ఈటీసీ) వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసి బదిలీపై వచ్చారు. ఇంతవరకు రెగ్యులర్ సీఈఓగా పనిచేసిన గనియా రాజకుమారి కొద్దిన నెలల కిందట బదిలీపై వెళ్లగా, డిప్యూటీ కలెక్టర్ అనితకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఎట్టకేలకు రెగ్యులర్ సీఈఓను నియమించడంపై పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చేనేత పరిశ్రమను ప్రోత్సహించండి..

- కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం గంటస్తంభం: జిల్లాలో చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులను కాపాడేందుకు చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉద్యోగులు ఖద్దరు వస్త్రాలు ధరించాలని సూచించారు. చేనేత వస్త్రాలు వాడడం వల్ల 32 రకాల ప్రాణాంతక రసాయనాలు భారి నుంచి తప్పించికోవచ్చునని చెప్పారు. ఈ వస్త్రాలు ధరించడం వల్ల భావితరాలకు భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలను అందించిన వారమవుతామని తెలిపారు. కార్యక్రమంలో జేసీ శ్రీకేష్ బి. లఠ్కర్, జేసీ-2 నాగేశ్వరరావు, డీఆర్వో రాజ్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమణమూర్తి, డీపీఆర్వో రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాలను అభివృద్ధి చేయాలి..

- పశు సంవర్ధక శాఖ ఏడీఏ ప్రసాద్

గరుగుబిల్లి: ఎన్ఆర్ఈజీఎస్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశుగ్రాస క్షేత్రాలను అభివృద్ధి చేయాలని పశు సంవర్ధక శాఖ ఏడీఏ కె.ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని నాగూరులో నిర్వహిస్తున్న పశుగ్రాస క్షేత్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గరుగుబిల్లి మండలంలో 27 ఎకరాలలో పశుగ్రాస క్షేత్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్షేత్రాల వల్ల పశువులకు అవసరమైన గ్రాసం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే పాడిరైతుల కోసం ఏడాదికో దూడ కార్యక్రమంనుకూడా నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పెరటికోళ్ల పెంపకంను కూడా చేపడుతున్నట్లు తెలిపారు. పరిశీలనలో స్థానిక వైద్యాధికారి ఎస్.సురేష్‌కుమార్ తదితరులున్నారు.

'ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి'

విజయనగరం కంటోన్మెంట్: ఆర్మీ ర్యాలీలో పాల్గొనే వారంతా విధిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సెట్విజ్ సీఈఓ ఎం. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి వచ్చే నెల 9 వరకు ఆన్‌లైన్ చేసుకున్న వారికి వచ్చే నెల 20 తర్వాత అడ్మిట్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఆయా కార్డుల్లో పేర్కొన్న విధంగా నిర్ణీత తేదీల్లో అర్ధరాత్రి 12.30 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పోస్టుల వివరాలను ఆయా క్యాటగిరీల ప్రకారం ఆన్‌లైన్‌లో చూసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08922-273768ను సంప్రదించాలన్నారు.

ప్రబలుతున్న జ్వరాలు



ఆసుపత్రిలో ఒక మంచంపై చికిత్స పొందుతున్న ఇద్దరు రోగులు

- మంచానికి ఇద్దరేసి జ్వరపీడితులు
- బల్లలపైనా...రోగులకు వైద్యసేవలు
- ప్రైవేటు ఆసుపత్రులనూ ఆశ్రయిస్తున్న వ్యాధిగ్రస్తులు



పడకలు చాలక బల్లలపై చికిత్స పొందుతున్న రోగులు

సాలూరు: జ్వరాలు మళ్లీ ముసురుకుంటున్నాయి. అడపా దడపా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో నాలుగైదు రోజులుగా జ్వరాలు ప్రబలుతున్నాయి. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. తాగునీటిలో సైతం మార్పులు రావడంతో పలు ప్రాంతాల్లో ప్రజలు జ్వరాల బారిన పడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు ప్రైవేటు ఆసుపత్రులు సైతం రోగులతో కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల తాకిడి ఎక్కువగా వుండడంతో కొత్త వార్డులో పడకలు రోగులతో నిండిపోవడంతో, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ గతంలో నిరుపయోగంగా పడి వున్న వార్డును సైతం వినియోగంలోకి తీసుకురావడంతో ఆ వార్డు సైతం రోగులతో నిండిపోయింది. కొన్ని పడకలపై ఇద్దరేసి రోగులు వైద్య సేవలు పొందేందుకు సర్దుకోవడం గమనార్హం. అంతేగాక పడకలు చాలకపోవడంతో అందుబాటులో వున్న బల్లల పైనే పడుకోబెట్టి వైద్యం చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రోగులకు సరిపడ మంచాలు లేకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే పరిస్థితుల్లో ఆర్థిక పరిస్థితులు బాగున్న వారు మరోవైపు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల వారు వారిని ఫీజుల రూపంలో పీడించేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగినంతగా సేవలు అందే పరిస్థితి లేకపోవడంతోనే వీరు ప్రైవేటు వైద్యులను సంప్రదించే పరిస్థితులు నెలకొన్నాయి.

ఎక్కువగా వైరల్ జ్వరాలు

జ్వర పీడితులలో అత్యధికంగా వైరల్ జ్వరాల బారిన పడ్డవారే ఉన్నట్టు వైద్య సిబ్బంది చెబుతున్నారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ తరహా జ్వరాలు ఉధృతమౌతున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో సాలూరు పట్టణంతో పాటు సాలూరు, పాచిపెంట, మక్కువ, రామభద్రపురం మండలాల రోగులు ఎక్కువగా కనిపిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోనే జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నట్టు సమాచారం.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్



ప్రతిన బూనుతున్న కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగు సంఘాల ప్రతినిధులు

విజయనగరం మున్సిపాలిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బికెవి.ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అక్కడి ఉద్యోగులను రెగ్యులర్ చేసిందన్నారు. అదే విధంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి హామీని నిలబెట్టుకోవాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ప్రాణాలకు తెగించి విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వారి పట్ల చిన్న చూపు చూడటం తగదన్నారు. ఈ విషయంలో కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి తమ యూనియన్ తరుపున సంపూర్ణ మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ జిల్లా చైర్మన్ బి.గోవిందరావు మాట్లాడుతూ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయటంతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామన్నారు. అనంతరం జేఏసీ నాయకులంతా సమావేశంలో చేసిన తీర్మాణాలు సాధించేంత వరకు ఐక్యపోరాటం చేస్తామంటూ చేయి చేయి కలిపి ప్రతిన బూనారు. సమావేశంలో జేఏసీ నాయకులు బి.ఉమా, కె.సత్యం,జి.సురేష్‌కుమార్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆన్‌లైన్ బిల్లింగ్

- ఎక్సైజ్ శాఖ ఈఎస్ శంభూప్రసాద్

సాక్షి ఎఫెక్ట్..



ఈఎస్ శంభూప్రసాద్

విజయనగరం రూరల్: జిల్లాలో 210 మద్యం దుకాణాల్లో ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్ బిల్లింగ్ విధానం అమలు చేయనున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏఈఎస్ ఎ.శంభూప్రసాద్ అన్నారు. 'ఆన్‌లైన్ ఇంతేనా!' అనే శీర్షికన బుధవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఈఎస్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నూతన మద్యం విధానం అమలైనప్పటి నుంచి ఇప్పటి వరకు 170 మద్యం దుకాణాలకు కంప్యూటర్లు ఏర్పాటుకు కార్వే సంస్థతో ఒప్పందం చేయడం జరిగిందన్నారు. వీటి నిర్వహణకు నెలకు రూ.5 వేలు అద్దె చెల్లించడం జరుగుతుందని, ఈ నెల 25 నుంచి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. ప్రస్తుతం 143 మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్ విధానం అమలవుతుందన్నారు. లైసెన్స్‌దారులు అంతా కొత్తవారు కాబట్టి అమల్లో జాప్యం జరుగుతుందన్నారు. అలాగే కంప్యూటర్ల నిర్వహణను చూస్తున్న కార్వే సిబ్బంది తక్కువగా ఉండటంతో వీటి ఏర్పాటులో ఆలస్యం అవుతుందన్నారు. అలాగే సుమారు 10 మద్యం దుకాణాలకు సిగ్నల్స్ అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇటీవల నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన బార్ నుంచి మద్యం బాటిళ్లను బెల్టు దుకాణాలకు సరఫరా చేస్తుండడంతో బార్‌పై కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించినట్టు చెప్పారు.

పోలీసు శాఖలో పదోన్నతులు : ఎస్పీ

విజయనగరం టౌన్: జిల్లాలో పని చేస్తున్న ఇద్దరు ఏఎస్ఐలకు ఎస్ఐలుగానూ, ఏడుగురు హెచ్‌సీలకు ఏఎస్ఐలుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ విశాఖ రేంజ్ డీఐజీ సిహెచ్.శ్రీకాంత్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ జి.పాలరాజు బుధవారం పేర్కొన్నారు. ఉద్యోగోన్నతి పొందిన ఇద్దరు ఎస్ఐలలో బి.సోమరాజును పార్వతీపురం ట్రాఫిక్‌కు, వి.శ్రీనివాసరావును విజయనగరం సీసీఎస్‌కు బదిలీ చేశారు. అదే విధంగా ఉద్యోగోన్నతులు పొందిన ఏడుగురు హెచ్‌సీలకు కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీ చేసినట్లు తెలిపారు. విజయనగరం డీటీసీలో పని చేస్తున్న ఎమ్.గోపీకృష్ణను ఎస్.కోటకు, టూటౌన్ పీఎస్ ఎమ్.ప్రసాదరావును వల్లంపూడి పీఎస్‌కు, వన్‌టౌన్ టిసిహెచ్.యువరాజును ఎల్.కోట, సాలూరు రూరల్‌లో ఆర్.శ్రీరాములును బలిజిపేట, డెంకాడలో ఉన్న ఎ.త్రినాథరావును సాలూరు రూరల్‌కు, బలిజిపేటలో పని చేస్తున్న డి.మల్లేశ్వరరావును కొమరాడ, ఆంధ్ర పీఎస్‌లో పని చేస్తున్న రాంబాబు పాణిగ్రాహిని పాచిపెంట పీఎస్‌కు బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

కేంద్రాస్పత్రి వైద్యులపై విచారణ

విజయనగరం ఫోర్ట్: కేంద్రాస్పత్రి, ఘోషాస్పత్రిలో పని చేస్తున్న ఆరుగురు సివిల్ సర్జన్లను గురువారం వైద్య విధాన్ పరిషత్ జాయింట్ కమిషనర్ జయచంద్రారెడ్డి విచారించనున్నారు. ఈ మేరకు సివిల్ సర్జన్లు విజయవాడ పయనమైనట్టు తెలిసింది. ఏడాది కిందట సివిల్ సర్జన్లకు రోగులను క్లినిక్‌లకు తరలించడం, విధులకు సక్రమంగా హాజరు కావడం లేదనే ఆరోపణలపై వీరికి మెమోలు జారీ చేశారు. వీటిపై వారిని విచారించనున్నారు. విచారణకు హాజరు కావాల్సిన వారిలో డాక్టర్ బి.గౌరీ శంకర్(కేంద్రాస్పత్రి), డాక్టర్ బి. వి.రవిచంద్ర(ఘోషాస్పత్రి), డాక్టర్ కె.ఎన్.మూర్తి (కేంద్రాస్పత్రి), డాక్టర్ ఉషారాణి(ఘోషాస్పత్రి), డాక్టర్ ఎన్. వేణుగోపాల్(కేంద్రాస్పత్రి), డాక్టర్ కె. వి.మురిళీమోహన్ (కేంద్రాస్పత్రి) ఉన్నారు.

ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి డిమాండ్

విజయనగరం అర్బన్: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. జిల్లాలో గిరిజన నిరుద్యోగులు పెరుగుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించడానికైనా ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల కోసం ప్రత్యేక డీఎస్సీని నిర్వహిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. సంఘం అధ్యక్షుడు అడ్డూరి పైడితల్లి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ నాయకులు ఎం.అమర్‌నాథ్, ఏటీ దొర, బంగారు దొర, సత్యన్నారాయణ, కె.అప్పారావు, మహిళా ప్రతినిధులు సునీత, పద్మా, సుగుణ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను చుట్టుముట్టిన నాగావళి నీరు



పాఠశాల చుట్టూ చేరిన నీరు

జియ్యమ్మవలస(కురుపాం): మండలంలోని బాసంగి ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ బుధవారం ఉదయానికి నాగావళి నీరు వచ్చి చేరడంతో విద్యార్థులు భయాందోళనలు చెందుతున్నారు. నాగావళి నది గేట్లు మూసి వేయడంతో నీరు పాఠశాలలోకి వచ్చి చేరుతుందని ఉపాధ్యాయులు తిరుమలరావు తెలిపారు. ఒడిశాలో వర్షం పడడంతో పాటు నాగావళి నది గేట్లు మూసి వేయడం వల్ల నీరు పాఠశాల ఆవరణ వరకు వచ్చిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే గ్రామంలోకి కూడా నీరు వచ్చే ప్రమాదముందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిర్వాసిత గ్రామానికి ప్రభుత్వం చిన్నచూపు చూడడంతోనే ఇలాంటి దుస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

లక్ష్యాలను పూర్తి చేయాలి

- అధికారులకు సీఎస్ ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టరు, ఇతర అధికారులు

విజయనగరం గంటస్తంభం: ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి శాఖ అధికారులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో వివిధ శాఖల అనుసంధానంతో చేపట్టిన పనులు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనరు రామాంజనేయులతో కలిసి బుధవారం ఆయన కలెక్టరు వివేక్‌యాదవ్, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులతో భవనాలు, రోడ్లు, నీరుచెట్టు తదితర పనులు చేపడుతున్నారని, ఇవన్నీ వేగంగా పూర్తి చేయాలన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో మొక్కలు నాటాలన్నారు. జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 9 నుంచి 15సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి సెప్టెంబరు 8వ తేదీలోగా తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ చేయించి, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయించాలని ఆదేశించారు. శ్మశాన వాటికల అభివృద్ధి పనులు, చేపల ఉత్పత్తుల యూనిట్ పనుల్లో జిల్లా మొదటి స్థానంలో, చంద్రన్న గడ్డి క్షేత్రాలు, జలసిరి పనుల్లో రెండో స్థానంలో ఉందన్నారు. స్వచ్ఛభారత్‌లో మిషన్ కింద చేపట్టిన పనులను కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టరును సీఎస్ ఆదేశించారు. కలెక్టరు వివేక్‌యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధిహామీ పనులు ప్రగతిని సీఎస్‌కు వివరించారు. అంగన్‌వాడీ భవనాలు నిర్మాణం, రోడ్లు ప్రగతి గురించి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జేసీ శ్రీకేష్ లత్కర్, జేసీ–2 నాగేశ్వరరావు, జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ అనిత, కేఆర్సీ ఎస్డీసీ శ్రీలత, సీపీవో విజయలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవితకు పునాది

కంప్యూటర్... లాప్‌టాప్... అంటే వినడమే తప్ప వాటి పనితీరు వారికి ఏమాత్రం తెలీదు. కానీ ఇప్పుడు వాటిపై అలవోకగా సాధన చేస్తున్నారు. సరికొత్త కోర్సులు సునాయాసంగా నేర్చుకోగలుగుతున్నారు. సామాన్య కుటుంబాలనుంచి వచ్చేవారికి చక్కని భవిత లభించాలి... కంప్యూటర్‌పై సంపూర్ణ పరిజ్ఞానం పెంచుకోవాలి... కార్పొరేట్‌కు దీటుగా రాటు దేలాలి... సాంకేతిక నైపుణ్యాన్ని ఆకళింపు చేసుకోవాలి... ఇదే లక్ష్యంతో గురుకులంలో ప్రత్యేక తరగతులు మొదలయ్యాయి. నిరుపేదలైన విద్యార్థినుల బంగారు భవితకు సోపానాలుగా రూపొందుతున్నాయి. నిపుణుల శిక్షణలో యానిమేషన్... డిజైనింగ్... వీడియో గేమ్స్... సొంతంగా రూపొందించుకునే శక్తిని సాధిస్తున్నారు. గూగుల్ సంస్థ పోటీలకు సమాయత్తమవుతున్నారు.


నెల్లిమర్ల గురుకులంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

నెల్లిమర్ల రూరల్: గురుకులాల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు గూగుల్ సంస్థ ఓ ప్రత్యేక కార్యక్రమానికి బీజం వేసింది. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులకు పైసా ఖర్చు లేకుండా కంప్యూటర్ పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణను అందిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినుల్లో ఒక్కో పాఠశాల నుంచి 12మంది చొప్పున ఎంపిక చేసి నెల్లిమర్లలోని బాలికల గురుకుల పాఠశాలలో శిక్షణనిస్తున్నారు. 20రోజుల పాటు ఇక్కడే ఉండి మెలకువలను నేర్చుకుంటున్నారు.

- హైస్కూల్ స్థాయినుంచే విద్యార్థులకు సాంకేతిక శిక్షణ
- కంప్యూటర్‌పై సంపూర్ణ పరిజ్ఞానం పెంపొందించేందుకే
- గూగుల్ నిర్వహించే పోటీలకు సమాయత్తం
- నెల్లిమర్ల గురుకులంలో ప్రత్యేక తరగతులు
- శిక్షణ పొందుతున్న మూడు జిల్లాలకు చెందిన 55మంది

గూగుల్ పోటీలకు సమాయత్తం

మూడు జిల్లాల్లో ఉన్న సుమారు 20 సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి 12మంది వంతున బాల బాలికలను ఎంపిక చేసి వారికి కంప్యూటర్ ప్రాథమిక ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై గూగుల్ సంస్థ జాతీయస్థాయిలో నిర్వహించనున్న పోటీలకు వీరిని సిద్ధం చేస్తున్నారు. చదువుతో పాటు బాలబాలికల్లో ఆసక్తికి అనుగుణంగా సృజనాత్మకతను వెలికి తీస్తున్నారు. శిక్షణలో భాగంగా యానిమేషన్, డిజైనింగ్, వీడియో గేమ్స్‌ను రూపొందించడంలో పట్టు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు. 5నుంచి 10వ తరగతి చదువుతున్న వారికి నిర్వహించే ఈ శిక్షణ అనంతరం ప్రతి విద్యార్థికి గూగుల్ సంస్థ ధ్రువపత్రం అందించనుంది. శిక్షణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఎంపిక చేసి సెప్టెంబర్‌లో జరగనున్న రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు.

ఉత్సాహంగా శిక్షణ

విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న గురుకులాల్లో చదువుతున్న బాలికలు మొత్తం 55మంది నెల్లిమర్ల గురుకులంలోనే శిక్షణ తీసుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చి మరీ శ్రద్ధగా శిక్షణ పొందుతున్నారు. ప్రిన్సిపాల్ డి.రమాదేవి పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ శిక్షకులు రోజారాణి తరగతులను నిర్వహిస్తున్నారు. యానిమేషన్ విభాగంలో బర్త్‌డే కార్డు, అక్వేరియమ్స్, కన్వర్జేషన్ వంటి ఆసక్తి వీడియోలను పలువురు బాలికలు ఇప్పటికే రూపొందించారు. వివిధ అంశాలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ అక్కడున్న అధ్యాపకుల ప్రశంసలను పొందుతున్నారు.

శిక్షణతో ఉపాధి అవకాశాలు



విద్యార్థులకు సాంకేతికతపై ఇస్తున్న శిక్షణతో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి. బాలికలంతా కంప్యూటర్ విద్యపై ఆసక్తి కనబరుస్తున్నారు. పేద విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. మూడు దశల్లో విద్యార్థులకు శిక్షణను అందిస్తున్నాం. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ కంప్యూటర్ విద్యను ఒక సబ్జెక్టుగా పెడితే ఇంకా బాగుంటుంది.

– ***ఎల్.రోజారాణి***, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షకురాలు

సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది



శిక్షణ వల్ల మాలో పోటీతత్వం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ఆసక్తి పెరిగింది. ఈ శిక్షణ మా లాంటి పేద విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరం. సాంకేతికతపై పూర్తి అవగాహన సాధిస్తున్నాం. శిక్షకులు కూడా మంచిగా బోధిస్తున్నారు. అలాగే చదువుపై కూడా శ్రద్ధ పెరుగుతోంది. మా కాళ్లపై మేము నిలవగలమనే నమ్మకం ఏర్పడింది.

– ***బి.అనీష***, పదోతరగతి,
చీపురుపల్లి, విజయనగరం జిల్లా

ఎంతో ఉపయోగం



ఈ శిక్షణ పై చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. ల్యాప్‌టాప్ గురించి ఇప్పటివరకు ఏమీ తెలియదు. ఈ శిక్షణ ద్వారానే కంప్యూటర్‌పై అవగాహన ఏర్పడింది. కోడింగ్ ద్వారా సరికొత్త అంశాలను నేర్చుకుంటున్నాం.

– ***బి.మౌనిక***, వంగర, శ్రీకాకుళం జిల్లా

కొలువ




విజయనగరం కంటోన్మెంట్: గణనాథునికి ఘనంగా పూజలర్పించేందుకు జిల్లా సంసిద్ధమైంది. ఊరూ వాడా ఏకమై ఏకదంతుని తొమ్మిది రోజుల పాటు స్మరించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పలు మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో పెద్ద పెద్ద వినాయక విగ్రహాలు సిద్ధం అయ్యాయి. మరో పక్క భారీ సెట్టింగులతో ఆయా గ్రామాల్లో అలరారేందుకు కావాల్సిన ముస్తాబు చేస్తున్నారు. మరికొద్ది గంటల్లో మహా గణపతీ మనసా స్మరామీ అంటూ జిల్లా భక్తిభావంతో ఉప్పొంగే సమయం రానున్నది. జిల్లాలో చాలా చోట్ల కల్యాణమండపాల్లా సెట్లు వేస్తున్నారు. భారీ సెట్టింగులతో వినాయక చవితి ఉత్సవాలు చేసేందుకు జిల్లాలోని యువత, పెద్దలు, ప్రజా ప్రతినిధులు కూడా సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో పలు గ్రామాలకు విగ్రహాలను తరలిస్తున్నారు. ఒక్కో విగ్రహానికి రూ. 2వేల నుంచి సుమారు రూ. 50 వేల వరకూ ఖర్చు చేస్తున్నారు. ఎస్.కోట, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, చీపురుపల్లి, కొత్తవలస వంటి పట్టణాల్లో అయితే ఈ ఖర్చులు

వాడవాడల

మరింత ఎక్కువవుతున్నాయి.

శుక్లాంబర'ధర'ం!

ఈ ఏడాది మహాగణపతి వేడుకలు
కూడుకుంటున్నాయి. నిత్యవసర సరకు
వినాయక చవితికి సంబంధించిన పూజ
గ్రి వస్తువుల ధరలు కూడా భా
ఉన్నాయి. దీంతో వినియోగదారు
హడలి పోతున్నారు. అరటిపండ్లు డజన
రూ.60 నుంచి రూ. 80లు పలుకుతు
న్నాయి. ఇక టెంకాయలు ఒక్కోటి
రూ. 20కి తక్కువ లేదు. విఘ్నేశ్వరుడికి ఇష్టమైన వెలగపండు ఎన్నడూ లేనంతగా ఒక్కోటీ రూ.10లు పలుకుతోంది. ఇక ఇతర పండ్ల రకాలన్నీ రూ.వందకు పై మాటే! దీంతో వినాయక చవితి పండగ కాస్త ఖర్చుతో కూడుకున్నదేనని వినియోగదారులు వాపోతున్నారు.
అయితే ఆదిదే
వుని పండగ కా
డంతో
అందరూ
ఇష్టపడి
ధరలు
ఎక్కువయి
నా తప్పనిసరిగ
కొనుగోలు చేస్తు


అలంకరణ చేసుకుని సిద్ధమైన గణనాథులు

తీరేందుకు

- విభిన్న రూపాల్లో ప్రతిష్టకు సన్నద్ధమవుతున్న ప్రతిమలు
- వాడవాడలా ఉత్సాహంగా సాగుతున్న ఏర్పాట్లు
- పందిర్ల ఏర్పాటులోనూ... చూపిస్తున్న ప్రత్యేకతలు
- భారీ సెట్టింగులతో ఆకట్టుకునే యత్నం

...ణపయ్య పండగకు ప్రతిమలు సమాయత్తమవుతు...యి. విభిన్న రూపాలు... భారీ సెట్టింగులతో విలక్ష...మైన పందిర్లు రూపు దిద్దుకున్నాయి. బాహుబలిగా... ...ర్వతీనందనునిగా... సెల్ఫీ గణేశునిగా... భారీ కాయు... గుజ్జురూపునిగా... ఇలా వేవేల రూపాలతో అలరించ...న్నాయి. పర్యావరణ హితం కోరుతూ... ప్రజల్లో పెరుగు... చైతన్యంతో మట్టివినాయక విగ్రహాలే ఎక్కువగా ఏర్పా...తున్నాయి. శుక్రవారం నుంచి మొదలుకానున్న ఈ ఉత్సవాలకు రెండు రోజుల ముందే విగ్రహాల తరలింపు ఊపందుకోవడంతో అంతటా సందడి చోటు చేసుకుంటోంది.



సెల్ఫీ గణేశా...

మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 9553955798 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్



ఆకర్షణీయంగా సిద్ధమౌతున్న ప్రతిమలు

తుదిరూపు దిద్దుకుంటూ..

సాలూరు: పల్లె... పల్లెనా... వినాయకచవితి పండగకు ప్రతిమలు సిద్ధ మవుతున్నాయి. ఇప్పటివరకు మట్టితో వినాయకప్రతిమలను తయారుచేయడంలో బిజీగా మారిన కుమ్మరి కళాకారులు రెండు రోజులుగా ఆకర్షణీయమైన రంగులను అద్దే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో మాదిరిగా చేతి బ్రష్షుతో మాత్రమే కాకుండా వాటర్ కలర్స్‌ను గన్‌తో పిచికారీ చేస్తూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు యత్నించడం విశేషం. రంగులద్దడంలో కుమ్మరి కుటుంబీకుల్లో మహిళలు, చిన్నారులు సైతం తమ ప్రతిభాపాటవాలను చూపుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలను తలదన్నేలా మట్టి ప్రతిమలను రూపొందిస్తున్నారు. స్థానికంగా తయారైన ప్రతిమలను సాలూరు పట్టణంతోపాటు సాలూరు, పాచిపెంట, రామభద్రపురం మండలాల ఉత్సవ నిర్వాహకులు కొనుగోలు చేసి తరలిస్తారు.



ప్రతిమకు రంగులద్దుతున్న మహిళలు

ఎకో వినాయకులు

శృంగవరపుకోట: 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను' అన్న శ్రీశ్రీ కవిత ప్రేరణ ఇచ్చిందో ఏమో స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకోసం ఉపక్రమించారు. గణేశ్ నవరాత్రులు వస్తున్న సందర్భంగా పర్యావరణానికి హాని చేసే ఎనామిల్స్, రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే గణేశ్ విగ్రహాలు వినియోగించొద్దని... మనకు అందుబాటులో ఉన్న వస్తువులతో వినాయక విగ్రహాలు తయారు చేయొచ్చని... చెప్పేందుకు ప్రయత్నం చేశారు.



ఎకోఫ్రెండ్లీ వినాయక విగ్రహాలతో వివేకానంద విద్యార్థులు

...సందడి!

...ాగా ఖర్చుతో ...లతోపాటు ...ా సామ ...రీగానే ...లు

'ఎకో' దంతాయ... వంక్రతుండాయ..

- సాక్షి, స్పార్క్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విజయనగరం మున్సిపాలిటీ: ప్రజాహితమే ధ్యేయంగా పాఠకుల మన్ననలు పొందుతున్న 'సాక్షి' దిన పత్రిక సమస్త జీవకోటి మనుగడకు ఆధారమైన పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందడుగు వేసింది. దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే వినాయక చవితి పండుగలో ప్రజలంతా మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని సూచిస్తూ బుధవారం స్థానిక కోట జంక్షన్, జీయర్ కాంప్లెక్స్‌లోని 'సాక్షి' కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసింది. స్పార్క్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో 500 మట్టి ప్రతిమలను 'సాక్షి' విజయనగరం బ్యూరో ఇన్‌చార్జి బోణం గణేష్, స్పార్క్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పి.వి.పద్మనాభం, భవానీ భక్తులకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో 'సాక్షి' సిబ్బంది పాల్గొన్నారు.




మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్న 'సాక్షి', స్పార్క్ ప్రతినిధులు



మైదాపిండితో...



నవధాన్యాలతో...



క్యాబేజీ-వంకాయలతో...



కూరగాయలతో సిద్ధమైన గణపతి



కాగితంతో...



బియ్యంతో...



పసుపుతో...

50 రకాల ప్రతిమలతో షో

కళాశాలలో బీఏ చదువుతున్న విద్యార్థులు 50 మంది కలిసి 14 గ్రూపులుగా ఏర్పడి బుధవారం పర్యావరణ హితమైన గణేశ్ ప్రతిమల తయారీకి పూనుకున్నారు. నవధాన్యాలు, బియ్యం, మట్టి, పసుపు–కుంకుమ, కూరగాయలు, కాగితం, మైదాపిండి, పత్తి–ఊలు, వెల్లుల్లిపాయలు, బంగాళదుంప, క్యాబేజీ, సీడీలు వంటి సామగ్రితో సాయంత్రానికి వేర్వేరు భంగిమల్లో ఉన్న 50 వినాయక ప్రతిమలను సిద్ధం చేశారు. వాటిని కళాశాల ఆడిటోరియంలో ప్రదర్శించి వాటికి ధర నిర్ణయించి వేలం వేశారు. విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ వినాయకులను పూజించండి. మానవాళి ఆరోగ్యాన్ని సంరక్షించండి అంటూ ప్రచారం చేశారు. వీరి ప్రయత్నాన్ని విద్యాసంస్థల అధినేత సి.హెచ్.ఆర్.కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ భాస్కర్, సహాధ్యాపకులు అంతా అభినందించారు.

లెండిలో ముగిసిన వర్కుషాప్


సర్టిఫికెట్లను అందజేస్తున్న కంపెనీ ప్రతినిధి

డెంకాడ(నెల్లిమర్ల): జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో గేట్ వే టు ఆర్ అండ్‌డీ కంపెనీస్ పేరిట నిర్వహించిన వర్కుషాప్ బుధవారంతో ముగిసింది. జిషాన్ బార్‌కోడ్ ఫుడ్ కౌంటర్ అప్లికేషన్‌తో పాటు కోడింగ్ మెలకువలను రీసోర్సుపర్సన్‌గా హైదరాబాద్ నుంచి విచ్చేసిన మెషిన్ ఆర్‌అండ్‌బీ ఫ్యాకల్టీ రోహిణికుమార్ బార్ల వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా కొత్త అంశాలను నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. కంప్యూటర్ విభాగాధిపతి ఎ.రామారావు, సెక్రటరీ కె.శివరామకృష్ణ తదితరులు మాట్లాడారు. వర్కుషాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు మూర్తి, జయశ్రీ, రవితేజ, బీఏ స్వామి, కార్తీక్, అంజిరెడ్డి, పి.శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ బజాజ్ సీటీ-100 బైక్ ఆవిష్కరణ


న్యూ బజాజ్ సీటీ-100 బైక్‌ను ఆవిష్కరిస్తున్న రవాణాశాఖాధికారి

విజయనగరం మున్సిపాలిటీ: దేశంలో నెంబర్ -1 ఆటోమొబైల్ తయారీ సంస్థ బజాజ్ ఆటో, కమ్యూటర్ శ్రేణిలో అత్యంత ప్రజాదరణ పొందిన సీటీ-100 అల్లాయ్‌ను ఎలక్ట్రిక్ స్టార్ట్ ఫీచర్‌తో రూపకల్పన చేయటం వాహన చోదకులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని రవాణా శాఖ అధికారి ఎం.కనకరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని కృష్ణ బజాజ్ షోరూంలో జరిగిన సరికొత్త సిటీ-100 బజాజ్ ద్విచక్ర వాహనం ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ ధరకే లభించే సీటీ-100 బైక్‌కు అమర్చిన రేడియం స్టిక్కర్లలో రాత్రి వేళల్లో ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. విప్లవాత్మకమైన 99.27 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్, 8.2 బీహెచ్‌పీ పవర్, ఫ్లెక్సిబుల్ సైడ్ ఇండికేటర్‌లు వాహనం నడిపేందుకు మరింత అనువుగా ఉంటాయన్నారు. షోరూం నిర్వాహకులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ నూతన సిటీ -100తో మార్కెట్ షేర్ మరింత పెరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్డే కదా!

పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న గుడ్లు పరిమాణంలో మరీ చిన్నవిగా ఉంటున్నాయి. వీటిని కేంద్రాలకు సరఫరా చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్లకు అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతోనే ఇలాంటి గుడ్లు సరఫరా చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. గుడ్డే కదా! అని ఊరుకుంటే దీనికి ఖర్చు చేస్తున్న మొత్తం చూస్తే రూ.కోట్లలో ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే...

- ఎంత నిర్లక్ష్యం!!
- నెలకు రూ.కోటి ఖర్చు...
- గత్యంతరం లేక తీసుకుంటున్న అంగన్‌వాడీలు


పట్టణంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రానికి సరఫరా చేసిన చిన్న సైజు గుడ్లు

విజయనగరం ఫోర్ట్: అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లు చిన్న సైజులో ఉంటున్నాయి. గుడ్ల సరఫరాలో గోల్‌మాల్ జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడిగే వాడు లేరనే ధీమాతోనే గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ వారు ఇష్టానుసారంగా గుడ్లును సరఫరా చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పిచ్చిక గుడ్లు లాంటి గుడ్లు కేంద్రాలకు సరఫరా అవుతున్నాయి. గత్యంతరం లేక అంగన్‌వాడీలు వాటినే తీసుకుంటున్నారు. పసి పిల్లలు, గర్భిణులకు, బాలింతలకు అందించే గుడ్ల సరఫరాలో అక్రమాలు జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో 17 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. 17 ప్రాజెక్టుల్లో 2987 అంగన్‌వాడీ, 742 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో మూడేళ్లలోపు పిల్లలు 85,331మంది, 3నుంచి ఆరేళ్లలోపు పిల్లలు 47,074మంది, గర్భిణులు 22,457మంది, బాలింతలు 21,638 మంది ఉన్నారు. మొత్తం 1,76,500 మంది లబ్ధిదారులు ఉన్నారు. గర్భిణులకు ప్రతీ నెలా 16 గుడ్లు, ఏడు నెలల నుంచి మూడేళ్ల వయస్సులోపు పిల్లలకు ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో ఎనిమిది ఉడికించిన గుడ్లు ఇస్తున్నారు. 3నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు వారానికి నాలుగు రోజులు ఉడికించిన గుడ్లు పెడుతున్నారు.

నెలకు 21లక్షల గుడ్లు...

జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు నెలకు 21,41,352 గుడ్లు సరఫరా అవుతున్నాయి. ఇందులో మూడేళ్లలోపు పిల్లలకు 6,82,648గుడ్లు, మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు 7,53,184, గర్భిణులు, పిల్లలకు 7,05,520 గుడ్లు సరఫరా అవుతున్నాయి. ఇందుకోసం నెలకు రూ.1,07,06,760 వరకు ఖర్చు చేస్తున్నారు.

ఫిర్యాదు చేయాలి...

చిన్న గుడ్లు ఎక్కడైనా సరఫరా అయితే తన దృష్టికి తీసుకురావాలి. వెంటనే వాటిని వెనక్కి పంపిస్తాం. చూడడానికి కొన్ని గుడ్లు చిన్నవిగా కనబడుతున్నాయి. కాని యావరేజ్‌గా అన్ని గుడ్లును తూనిక వేస్తే బరువు సరిపోతుంది.

– ఎం.శ్రీదేవి, సీడీపీఓ, విజయనగరం

గుడ్డు 40 గ్రాముల్లోపే...

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే గుడ్లులో చాలా వరకు 35 గ్రాములు నుంచి 40 గ్రాములకు మించి ఉండడం లేదని తెలిసింది. వాస్తవంగా 45 గ్రాములు నుంచి 52 గ్రాములు గుడ్డు బరువు ఉండాలి. పిల్లలకు అందించే గుడ్లు కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా... కాంట్రాక్టర్ నాణ్యమైన గుడ్లును సరఫరా చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో గుడ్డుకు రూ.4ల 68 పైసలు చొప్పున చెల్లిస్తున్నారు. నాణ్యమైన, పెద్ద గుడ్లును కేంద్రాలకు అందించాలి. కాని కాంట్రాక్టర్ చిన్న గుడ్లును కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్టు తెలిసింది.

తపాలా ఉద్యోగుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

విజయనగరం టౌన్: తపాలా శాఖలో ఉన్న మూడు లక్షల ఉద్యోగాల్లో సుమారు అన్ని కేడర్లలో 60వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పని భారం ఇతర ఉద్యోగులపై పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని ఆల్ ఇండియా తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్- సి డివిజన్ కార్యదర్శి కంది నారాయణరావు డిమాండ్ చేశారు. కేంద్ర సంఘాల పిలుపు మేరకు స్థానిక హెడ్ పోస్టాఫీస్ ఆవరణలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం నిరసన చేపట్టారు. ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో ఉన్న మూడు లక్షల గ్రామీణ డాక్ సేవక్‌ల వేతన కమిటీ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించి తొమ్మిది నెలలైనా ఇంతవరకూ అంగీకరించకపోవడం దారుణమన్నారు. వెంటనే ఆమోదించి, వాటిలో ఆమోదయోగ్యమైన సిఫార్సులను వెంటనే అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లో మెంబర్‌షిప్ వెరిఫికేషన్ అమలు చేసి డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు మెంబర్‌షిప్ వెరిఫికేషన్ రిజల్ట్సను తెలియపర్చాలన్నారు. కొత్తస్కీమ్‌లు పేరుతో టార్గెట్ విధించి ఉద్యోగులను హింసించరాదని, కంట్రీబ్యూటరీ నెగ్లిజెన్సీ పేరుతో జరుగుతున్న అరాచకాలను నిలుపు చేయాలన్నారు. తపాలా శాఖలో పని చేస్తున్న పార్ట్ టైమ్ కంటింజెంట్ ఉద్యోగుల 6వ, 7వ వేతన కమిటీ సిఫార్సులను వారికి అమలు చేయాలన్నారు. తపాలా శాఖను ప్రైవేటీకరణను ఆపు చేయాలన్నారు. కేడర్ రీస్ట్రక్చర్‌ను తపాలాలో గల అన్ని శాఖల్లో అమలు చేయాలని, పోస్టల్ పెన్షనర్‌లకు సీసీహెచ్ స్కీమ్ అమలు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. సమ్మెకు సీఐటీయూ శ్రీనివాస్ మద్దతు పలికారు. సమ్మెతో తపాలా శాఖలో ఉన్న అన్ని పనులు 90 శాతం వరకూ స్తంభించాయన్నారు. నిరసనలో సంఘ నాయకులు పప్పల శ్రీనివాస్, పి.నారాయణ, జి.తాతినాయుడు, బి.ప్రసాద్, ఎ.పెంటపాపయ్య, అధిక సంఖ్యలోఉద్యోగులు పాల్గొన్నారు.

బొబ్బిలి రైల్వేస్టేషన్‌ను సందర్శించిన రైల్వే డీఆర్ఎం


ట్రాక్ వెడల్పు, మందాన్ని తనిఖీ చేస్తున్న డీఆర్ఎం మథూర్

బొబ్బిలి(బాడంగి): బొబ్బిలి రైల్వేస్టేషన్‌లో రైల్వే డివిజనల్ మేనేజర్ మథూర్ బుధవారం తనిఖీలు చేపట్టారు. విశాఖ నుంచి బయలుదేరిన డీఆర్ఎం తొలుత బాడంగి మండలం డొంకినవలస రైల్వేస్టేషన్ వద్ద దిగి రైల్వే ట్రాక్ జంక్షన్‌ల వద్ద తనిఖీ చేశారు. అక్కడి ట్రాక్‌ల వెడల్పు మందాన్ని రైల్వే ఇంజినీరింగ్ అధికారుల సహాయంతో తెలుసుకున్న డీఆర్ఎం కొద్దిసేపు స్టేషన్‌లో ఆగి అక్కడి సిబ్బంది పనితీరు, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి బొబ్బిలి స్టేషన్‌కు చేరుకున్న డీఆర్ఎం ట్రాక్‌ల జంక్షన్ల వద్దకు చేరుకొని తనిఖీలు చేసి కొలతలను పరిశీలించారు. వాటి వెడల్పు, మందాన్ని తెలుసుకొన్న ఆయన అక్కడి ఇంజినీరింగ్ అధికారులకు వీటి నిర్వహణపై పలు సూచనలిచ్చారు. ఇటీవల తరుచు ట్రాక్‌ల వైఫల్యంతో రైలు ప్రమాదాలు జరుగుతున్నందున డీఆర్ఎం వాటి పరిస్థితిని చూశారు. డీఆర్ఎం బొబ్బిలి రైల్వేస్టేషన్ ప్లాట్ ఫారంపై దిగిన వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, వైస్‌చైర్మన్ రమేష్‌నాయుడు, మల్లంపేట వార్డు కౌన్సిలర్ తెంటు పార్వతి, టీడీపీ నేత భాస్కరరరావు, రైల్వేబోర్డు మెంబరు నంబియార్ వేణుగోపాలరావు తదితరులు అయనను కలసి రైల్వే సమస్యలై వినతిపత్రాన్ని అందజేశారు. సీపీఎం నాయుకులు రెడ్డి వేణు, వాకాడ ఇందిర, శంకరరావు తదితరులు డీఆర్ఎంను కలసి రైల్వేసమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సాలూరు-బొబ్బిలి మధ్య నడిచిన రైల్వేబస్సు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే పునరుద్ధరించాలని కోరారు. హటియా-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని, గూడ్స్ షెడ్ మార్చాలని, విశాఖ-కొరాపుట్ ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్‌ను రోజూ నడిపేలా చూడాలని కోరారు. బొబ్బిలి-స్టేషన్ మల్లంపేట మధ్య రైల్వేగేటుపై అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు.

మిలియన్ మార్చ్‌కు కలెక్టర్‌కు ఆహ్వానం


వాల్‌పోస్టర్‌ను అందుకుంటున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం అర్బన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న విజయవాడలో చేపడుతున్న మిలియన్ మార్చ్ నిరసన కార్యక్రమానికి కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను ఆహ్వానించామని ఏపీసీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు గంట శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌కు వెళ్లి ఆయన్ని కలిసామని పేర్కొన్నారు. తొలుత ఆయనకు కార్యక్రమ ప్రచార వాల్‌పోస్టర్‌ను అందజేశామన్నారు. 2004 తరువాత నియామకాలలో అన్ని కేడర్ ఉద్యోగులకు సీపీఎస్ వర్తింపజేసారని, ఆ పరిస్థితిలో కలెక్టర్‌కి కూడా సీపీఎస్ అమలవుతందని అన్నారు. ఈ నేపథ్యంలో మిలియన్ మార్చ్ ఉద్యమం విషయాన్ని ఆయనకు తెలియజేస్తూ ఆహ్వానం పలికామన్నారు. కలెక్టర్‌ని ఆహ్వానించిన వారిలో ఏపీ జెఏసీ అమరావతి చైర్మన్ జనార్ధనరావు, కె.రవి, ఎస్.రామకృష్ణ, వి.రమణ ఉన్నారు.

సంఘాలకు మొండిచేయి..

- మంజూరు కాని రుణాలు
- ఆర్థిక ఆసరా లేకపోవడంతో మూతపడుతున్న సంఘాలు



విజయనగరం కంటోన్మెంట్:

పక్క చిత్రంలోని వ్యక్తి పేరు టి. సింహాచలం. పైడిమాంబ నాయీ బ్రాహ్మణ సహకార సంఘ అధ్యక్షుడు. సహకార సంఘాలు ఏర్పాటు చేసుకుంటే రూ.5 లక్షల రుణం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మెరకముడిదాంలో 2015–16 ఆర్థిక సంవత్సరంలో రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. విచిత్రమేమిటంటే 2003 నుంచి ఇతను తొమ్మిది సభ్యులతో సంఘం రిజిస్ట్రేషన్, ఎఫిలియేషన్ చేయించుకుని తిరుగుతున్నాడు. ప్రతీ సంవత్సరం దరఖాస్తు చేసేందుకు కుల ధ్రువీకరణ, స్థానికత, బ్యాంక్ పుస్తకాల జిరాక్స్‌లు సమర్పిస్తున్నాడు. వీటికీ కొంత ఖర్చవుతోంది. అలాగే ప్రయాణ చార్జీలు వీటికి అదనం. వీటి కోసం తొమ్మిది మంది సభ్యులకు ఒక్కొక్కరికీ సుమారు వెయ్యి రూపాయల ఖర్చు తప్ప లేదు. ఈ లెక్కన 14 సంవత్సరాలుగా ఈ సంఘం సుమారు లక్షా 26 వేల రూపాయలు ఖర్చు చేసింది. అయితే ఇంతవరకు ఈ సంఘానికి ఒక్క రూపాయి రుణం కాని, సబ్సిడీ కాని మంజూరు కాలేదు. పైపెచ్చు ఓ సారి ఆడిటర్ వీరి రిజిస్ట్రేషన్ పుస్తకాలన్నీ ఆడిట్ చేసేందుకు తీసుకెళ్లి పత్తా లేకపోవడంతో మళ్లీ రిజిస్ట్రేషన్, ఎఫిలియేషన్ చేయించుకునేందుకు తడిసిమోపెడయింది.

సహాయం అందేనా..

సంఘాలుగా ఏర్పడితే సహాయం చేస్తామన్న ప్రభుత్వం మిన్నకుండిపోతోంది. నిరుద్యోగులు, చిరు వ్యాపారులు, ఏ ఆసరా లేని పేదలంతా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సంఘాలుగా మారితే వారికి చేయూతనివ్వాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. సంఘాలుగా ఏర్పాటైనా ఒక్క అడుగూ ముందుకు పడక పోవడం వల్ల ఆయా సంఘాలు కునారిల్లుతున్నాయి. ఎటువంటి కార్యకలాపాలు చేయలేక సంఘాలన్నీ చితికిపోతున్నాయి.ఆర్థిక స్వావలంబన కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. సంఘాలుగా ఏర్పాటయ్యేందుకు దినసరి కూలీలుగా ఉన్న వారికి వివిధ ఖర్చుల కింద జేబులు గుల్లవుతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదు. బీసీ కార్పొరేషన్ ద్వారా సంఘాలను పటిష్టం చేస్తామని అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్నారు. కానీ ఏటా లక్ష్యాలు నిర్ధారించడం మినహా ఒక్క అడుగు ముందుకు పడడం లేదు. ఈ తంతు పదేళ్లుగా ఇలానే జరుగుతోంది. వ్యక్తిగతంగా ఉంటే రుణాలందడం లేదని చాలా మంది గ్రూపులుగా ఏర్పడినా ఫలితం లేకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన బడ్జెట్‌లో పావువాటా కూడా ఖర్చు చేయడం లేదు. గతేడాది మిగులు బడ్జెట్‌ను ఈ ఏడాది బడ్జెట్‌లో కలిపి రుణాలిస్తామన్నారు. కానీ అదీ కనిపించడం లేదు. జిల్లాలో 2,850 సంఘాలున్నాయి. ఇందులో ఎఫిలియేన్ చేసినవి కేవలం 400 మాత్రమే ఉన్నాయి. రుణాలు ఇవ్వకపోవడంతో సంఘాలు కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకోవడం మానేస్తున్నాయి. దీంతో ఆయా రిజిస్ట్రేషన్ అయిన సంఘాలన్నీ కాలపరిమితి ముగిసిపోయిన తర్వాత రెన్యువల్ చేసుకోవడం మానేశాయి. నాయీ బ్రాహ్మణులు, రజకులు, వడ్డెర, పూసల, శాలివాహన, మేదర, బట్రాజులు, విశ్వబ్రాహ్మణులు, తదితర పది ఫెడరేషన్లున్నాయి. అయితే ఈ సంఘాలను నడుపుతూ ఎఫిలియేషన్ అయిన వాటికి తప్పనిసరిగా సబ్సిడీలు, రుణాలు ఇవ్వాల్సి ఉంది. గతంలో నాన్ బ్యాంక్ లింకేజితో ఆర్థిక సాయం చేసేవారు. ప్రస్తుతం బ్యాంకు లింకేజీకి ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయా బ్యాంకులు ష్యూరిటీ అడుగుతున్నాయి. దీంతో సంఘాలన్నీ నిరుత్సాహంలో ఉన్నాయి.



బీసీ కార్పొరేషన్

జిల్లాలో ఉన్న బీసీ ఫెడరేషన్లు	:10
ఫెడరేషన్లలోని సంఘాలు	: 2850
ఎఫిలియేషన్ అయినవి	: 400
రుణాలు పొందినవి	:14
ప్రోత్సాహకం లేక మూతపడ్డ(రెన్యువల్ కాని) సంఘాలు	: 2,450

అధికారులు, బ్యాంకులతో తంటా!



జిల్లాలో సంఘాలన్నీ మూతపడుతున్నాయి. గతేడాది బడ్జెట్ మిగిలిపోతే ఈ ఏడాది బడ్జెట్‌లో కలిపి రుణాలు ఇస్తామన్నారు. ఈ ఏడాది బడ్జెట్ కనీసం ప్రారంభించనే లేదు. ఏటా సంఘాలకు ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి తప్ప ఎటువంటి ప్రయోజనమూ కలుగడం లేదు. ఓ పక్క అధికారులు మరో పక్క బ్యాంకర్లతో తంటాలు పడాల్సి వస్తోంది.

- పొట్నూరు భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్, నాయీ బ్రాహ్మణ సంఘం. విజయనగరం

జిల్లాలో బీసీ సంఘాలు, వాటి రుణ లక్ష్యం, మంజూరు, గ్రౌండయినవి పరిశీలిస్తే...

సంవత్సరం	లక్ష్యం	మంజూరు	గ్రౌండింగ్
2014-15	404	100	14
2015-16	104	0	0
2016-17	104	14	0
2017-18	55	0	0

గొర్రె తోక చందమే!

గతంలో ఆఫ్‌లైన్‌లో ఉన్నప్పుడూ ఇప్పుడు కొత్తగా ఆన్‌లైన్ వ్యవస్థ వచ్చినప్పుడు కూడా ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. ఆన్‌లైన్ ఏర్పాటు చేసి ఓబీఎంఎంఎస్ అంటూ కొత్త విధానం ఏర్పాటు చేసినా మధ్యవర్తులు, దళారులు, రాజకీయ నాయకులు మాత్రమే రుణాలు పొందగలుగుతున్నారు. విధానాలెన్ని మారినా సంఘాలకు ఆర్థిక సహాయం అందించడంలో ఎప్పుడూ గొర్రె తోక బెత్తెడు చందంగానే ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆయా సంఘాల నాయకులు వాపోతున్నారు.

గిరిజన జీవితాల్లో వెలుగులు

- ఐటీడీఏ పీఓ లక్ష్మీషా



సమావేశంలో మాట్లాడుతున్న పీఓ డాక్టర్ జి.లక్ష్మీషా

పార్వతీపురం టౌన్: గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఐటీడీఏ పీఓ డాక్టర్ జి. లక్ష్మీషా అన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో సెర్ప్ మానవ వనరుల అభివృద్ధి సంచాలకుడు డా. రాజేంద్రప్రసాద్ వెలుగు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, నిరుపేదలను గుర్తించి ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. చంద్రన్నబీమా పరిహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుడి అవసరం, ఆసక్తిని గుర్తించి ఎకనామిక్ సపోర్టు పథకాలను అందజేయాలని సూచించారు. గ్రామైక్య సంఘాల్లో పెద్ద ఎత్తున మహిళలను చేర్పించి రుణాలు అందించాలన్నారు.

పేదలతో కలసి పనిచేయాలి

పేదలతో కలిసి పనిచేసి పేదరికాన్ని రూపుమాపాలని సెర్ప్ హెచ్‌డీ డైరెక్టర్ డా. రాజేంద్రప్రసాద్ అన్నారు. చంద్రన్న బీమా లబ్ధిదారుడు మృతి చెందిన వెంటనే కుటుంబ సభ్యులకు దహన సంస్కార ఖర్చులకు రూ. ఐదు వేలు చెల్లించాలన్నారు. 11వ రోజున బీమా పరిహారం మంజూరు ఉత్తుర్వులు అందజేయాలని చెప్పారు. అనంతరం ఐటీడీఏ పరిధిలో వెలుగు ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఏపీడీ సావిత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో వెలుగు డీపీఎంలు, ఏరియా కోఆర్డినేటర్లు, ఏపీఎంలు, సీసీలు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్నీకాయిట్‌లో గురుకుల విద్యార్థి ప్రతిభ



బొబ్బిలి రూరల్: అనంతపురం జిల్లా కదిరిలో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన 32వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నీకాయిట్ పోటీలలో బొబ్బిలి ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థి ఎస్.యశ్వంత్‌కుమార్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి సత్తా చాటాడు. దీంతో సెప్టెంబర్ 2న కేరళలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఈ మేరకు బుధవారం స్థానిక గురుకుల పాఠశాలలో యశ్వంత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్‌కే మిశ్రా మాట్లాడుతూ, యశ్వంత్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఈటీ జేఎస్ శ్రీనివాసరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలకు రక్షణ

- అవసరమైన చట్టాలు తీసుకురావాలి
- ఏపీయూఎస్ఎంఏ జిల్లా కమిటీ
- నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

విజయనగరం అర్బన్: విద్యారంగంలో సేవలందిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఏపీ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏపీయూఎస్ఎంఏ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక గురజాడ స్కూల్‌లో నిర్వహించిన విలేకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ, ఇటీవల కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేయడం తగదన్నారు. దాడికి సంబంధించిన వారిపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చందాల రూపంలో బలవంతపు వసూళ్లకు సహకరించని పాఠశాలల యాజమాన్యాలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తగదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ప్రైవేట్ పాఠశాలల బంద్ పాటిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పాలకపాటి సన్యాసిరాజు, ప్రధాన కార్యదర్శి శేఖర్, గౌరవ అధ్యక్షుడు కృష్ణాజీ, సభ్యులు ఎం.అనిల్‌కుమార్, టి.మధు, అల్లు ఉమానాయుడు, సీహెచ్.రవితేజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీయుఎస్ఎంఏ జిల్లా కమిటీ ప్రతినిధులు

ఉత్సవాలకు షాక్..

- విద్యుత్ వినియోగానికి ముందస్తు అనుమతి తప్పనిసరి
- కిలో వాట్ విద్యుత్‌కు రూ.2,420 చెల్లంచాల్సిందే..

విజయనగరం మున్సిపాలిటీ: వినాయక చవితి ఉత్సవాలకు మైక్‌సెట్టింగ్‌లు, కళ్లు మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు తప్పనిసరి. ప్రతి ఏటా ఎంతో అట్టహాసంగా జరుపుకునే పండగకు ఈ సారి అధికారులు విధించిన నిబంధనలు అడ్డంకిగా మారనున్నాయి. ఉత్సవాల నిర్వహణకు ఏర్పాటు చేసుకునే ప్రత్యేక సెట్‌లకు వినియోగించే విద్యుత్ విషయంలో విద్యుత్ శాఖాధికారులు నిబంధనలు విధించారు. ఓ వైపు పోలీస్ శాఖ అధికారుల నుంచి అనుమతి పొందడం.. మరో వైపు విద్యుత్ శాఖ అధికారులు నుంచి అనుమతి తీసుకోవటం నిర్వాహకులకు భారంగా మారింది. చిన్నపాటి సెట్ వేసినా వేలాల్లో డిపాజిట్లు చెల్లించాల్సి రావడంతో ఉత్సవాలు జరిపేందుకు వెనుకడగు వేయాల్సిన పరిస్థితి దాపురించింది. ముందుగా కాల్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అనంతరం రూ. 50 ధరావత్తు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కనీసం ధరగా కిలోవాట్ లోడ్ వినియోగించుకోవాలంటే 2420 రూపాయలకు డీడీ ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. అదే రెండు కిలోవాట్‌ల విద్యుత్‌ను వినియోగించుకోవాలంటే రూ. 4,840 డీడీని చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ నిబంధనలు అతిక్రమించి విద్యుత్ వినియోగం చేస్తే దాడులు చేసి చోరీ కేసులు పెట్టేందుకు విద్యుత్ శాఖాధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇందుకోసం 10 రోజల పాటు విద్యుత్ విజిలెన్స్ అధికారులతో పాటు, ఏపీఈపీడీసీఎల్ ఏడీ, ఏఈలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు.



వినాయక ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సెట్

అనుమతి తప్పని సరి

వినాయక ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక సెట్‌లు వేసే నిర్వాహకులు ముందుస్తు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం కొంత మొత్తాన్ని చెల్లించాలి.

- పి.త్రినాథరావు, ఏడీఈ, విజయనగరం

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



లారీల యూనియన్ నాయకులతో మాట్లాడుతున్న టూటౌన్ సీఐ నరసింహమూర్తి

విజయనగరం టౌన్: లారీలకు సంబంధించి దొంగతనాల పట్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని టూటౌన్ సీఐ ఇ. నరసింహ మూర్తి తెలిపారు. బుధవారం స్థానిక టూటౌన్లో లారీ యూనియన్ ప్రతినిధులు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీపీఎస్ విధానం ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపివేయడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. సమావేశంలో టూటౌన్ ఎస్సై వి.అశోక్ కుమార్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మరింత చేరువలో వైద్యసేవలు



మాట్లాడుతున్న ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘ అధ్యక్షుడు పేరిరామయ్య

విజయనగరం మున్సిపాలిటీ: గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు నివ్వడంతో గ్రామీణులకు వైద్యం మరింత చేరువయ్యిందని ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేరిరామయ్య పంతులు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ వైద్యుల శిక్షణ తరగతులకు సంబంధించి ప్రభుత్వం జీఓ విడుదల చేయడం హర్షణీయమన్నారు. శిక్షణ అనంతరం మూడు నెలల పాటు ప్రభుత్వాస్పత్రుల్లోను.. 104 సంచార వైద్య కేంద్రాల్లో పనిచేసే అవకాశం లభిస్తుందని, అలాదే వీరికి ధ్రువ పత్రాలు కూడా అందజేస్తారని తెలిపారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు పీవీ గిరి, కె.సంతోష్‌కుమార్, సీహెచ్ పవన్ కుమార్, ఎం.చంద్రశేఖర్, కట్టమూరి ఆంజనేయులు, నూకరాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లకు అంతరాయం

- ఇబ్బంది పడిన క్రయ,విక్రయదారులు



క్రయవిక్రయదారులతో నిండిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

విజయనగరం రూరల్: విజయనగరం పశ్చిమ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ల మొరాయింపుతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఉదయం 10 గంటల నుంచి సర్వర్లు పనిచేయక పోవడంతో రిజిస్ట్రేషన్లకు వచ్చిన క్రయవిక్రయదారులు ఇబ్బంది పడ్డారు. యుపీఎస్ ఆగిపోవడం, డాక్యుమెంట్లు స్కానింగ్ చేసే స్కానింగ్ పరికరాలు పనిచేయకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాయంత్రం ఐదు గంటల వరకు కేవలం నాలుగు రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి.

– సిబ్బంది కొరత

వీటితో పాటు కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. సబ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక జూనియర్ అసిస్టెంట్ సెలవులో ఉన్నారు. దీంతో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఒక సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు డిప్యుటేషన్‌పై వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు.

పట్టణంలో చవితి సందడి

- పందిళ్ల పనుల్లో యువత

విజయనగరం మున్సిపాలిటీ:

దేశ ప్రజలంతా సంబరంగా జరుపుకునే వినాయక చవితి రానే వచ్చింది. జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా వినాయక చవితి సందడే కనిపిస్తోంది. వీధులు, ప్రధాన కూడళ్ల వద్ద వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించేందుకు చిన్నారులు, యువత ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. కొత్తపేట, కుమ్మరివీధి, దాసన్నపేట, తదితర ప్రాంతాల్లో మూడు నెలలుగా తయారు చేసిన వినాయక విగ్రహాలను వ్యాపారులు అమ్మకానికి పెట్టడంతో జిల్లాప రిషత్ , కన్యకాపరమేశ్వరి ఆలయం కూడలి, దాసన్నపేట, రైతుబజారు, కోటకూడలి వినాయక విగ్రహాల అమ్మకాలతో కళకళలాడాయి. పెద్ద వ్యాపారులు విజయవాడ, వేపగుంట, రైవాడ ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్న విగ్రహాలతో క్రయవిక్రయాలు జోరుగా సాగాయి. పట్టణానికి దగ్గరలోని ఉన్న కేఎల్ పురం, గంట్యాడ, అయ్యన్నపేట, నెల్లిమర్ల, ఎస్.కోట, తదితర ప్రాంతాల్లో వినాయక నవరాత్రులు నిర్వహించే సంఘాల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి వినాయక ప్రతిమలను కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. దీంతో ప్రతిమను తరలించే వాహనాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.



అమ్మకాలకు సిద్ధంగా ఉన్న వినాయకప్రతిమలు

మౌలిక సదుపాయాలు కల్పించాలి

- పీటీసీ ప్రిన్సిపల్ రాజశిఖామణి



సభలో మట్లాడుతున్న పీటీసీ ప్రిన్సిపల్ రాజశిఖామణి

విజయనగరం పూల్‌బాగ్: ఎల్‌బీజీ నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని పీటీసీ ప్రిన్సిపల్ రాజశిఖామణి కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమీపంలో ఎల్‌బీజీ నగర్‌లో 10వ వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అరుణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సభలో పీటీసీ ప్రిన్సిపల్ రాజశిఖామణి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలన్నారు. విద్య, వైద్యం, పర్యావరణం, తదితర విషయాల్లో తమ వంతు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ, ఎల్‌బీజీ నగర్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కాలనీ ఏర్పడి పదేళ్లయినా కనీసం రోడ్లు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి శంకరరావు, టీవీ రమణ, బుద్దరాజు రాంబాబు, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పి. రమణమ్మ, బూర్లి రమణ, రాకోటి ఆనంద్, అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విజయనగరం కంటోన్మెంట్: జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను బుధవారం పంపిణీ చేశారు. కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి చేతుల మీదుగా స్థానిక కోట వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి.రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కర్రోతు నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ వీఎస్ ప్రసాద్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు జి.సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్: విగ్రహాలు పంపిణీ చేస్తున్న అదితి గజపతిరాజు, శోభ స్వాతిరాణి

విద్యార్థులకు విగ్రహాలు..

విజయనగరం అర్బన్: పట్టణంలోని శ్రీఆదిత్య స్కూల్ విద్యార్థులకు యాజమాన్యం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అల్లు ఉమా నాయుడు మాట్లాడుతూ, మట్టి గణపతి విగ్రహాల వల్ల పర్యావరణానికి ముప్పు ఉండదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుప్పాడలో..

విజయనగరం రూరల్: మండల పరిధిలోని దుప్పాడలో సర్పంచ్ సైలాడ అరుణ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకా కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయకుని విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్ద సైలాడ పెంటయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసనా స్థాయి మెరుగుపరచాలి

విజయనగరం అర్బన్: ప్రాథమిక విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ప్రాధాన్యత ఇవ్వాలని పాఠశాల విద్య పరిశోధకులు సూచించారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు పలు అంశాలను వివరించారు. విద్యార్థులలో దాగి ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి బోధనలు అందించాలని సూచించారు. స్థానిక వీటీ అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కాన్ఫరెన్స్‌లో మండలంలోని మలిచర్ల, జొన్నవలస, వీటీ అగ్రహారం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంధకారంలో పారిశ్రామిక వాడ

విజయనగరం పూల్‌బాగ్: సారిపల్లి రోడ్డులో గల పారిశ్రామిక ప్రాంతం ఏడాదిగా అంధకారంలో ఉంది. దీంతో అక్కడ వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులు, ఆ రోడ్డులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

'గడప గడపకూ సంక్షేమ పథకాలు'



విజయనగరం అర్బన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు గాను బీజేపీ పట్టణ శాఖ బుధవారం 'గడప గడపకూ సంక్షేమ పథకాలు' కార్యక్రమం నిర్వహించింది. పట్టణ అధ్యక్షుడు సత్తి అచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 28వ వార్డు పరిధిలోని ఉడా కాలనీ ఫేజ్-1, సాయిబాబా టెంపుల్ ప్రాంతం, కామాక్షినగర్, పాల్‌నగర్‌లలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పర్యటించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు సుధీర్, రాంబాబు, యువమోర్చా పట్టణ కార్యదర్శి కూర్మారావు, విశ్వనాథం, మహిళా మోర్చా నాయకురాలు ప్రమీలారాణి, సుభద్ర, దేవి, పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

చెట్టును తొలగించరూ..

విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని ఉడా కాలనీ ఫేజ్-3లో గల గురజాడ పాఠశాల వెనుకభాగాన ఉన్న రోడ్డులో ఓ చెట్టు కూలిపోయింది. ఆరు రోజులవుతున్నా చెట్టును తొలగించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెట్టు కూలిన విషయాన్ని మున్సిపల్ సిబ్బందికి తెలియజేసినా ఏ ఒక్కరూ స్పందించలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్టు తొలగింపు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో
ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సాక్షి సంప్రదించవలసిన నెంబర్లు
9912440462
8074834728
టోల్ ఫ్రీ నెం. 1800 270 1083 (7AM to 8 PM)

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) α : β : γ = 1 : 3 : 2
2) α : β : γ = 3 : 2 : 1
3) α : β : γ = 2 : 3 : 1
4) α : β : γ = 1 : 2 : 3

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకావు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648δ 2) δ24688δ
3) δ26488δ 4) δ28648δ
5) δ26848δ

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T V U S R
↑ ↑ ↑ ↑ ↑
M O P Q N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.


23) 5; None of the expression follows.


24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

విద్యా, ఉద్యోగ సమాచారం; ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింపబడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?


పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



SAKSHI MEDIA GROUP
www.sakshi.com

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో

క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు: 9010203717.

పర్వతారోహకులకు అభినందనలు



రమణ, చిన్నమ్మలను అభినందిస్తున్న పీఓ లక్ష్మీషా

పార్వతీపురం టౌన్: ఆఫ్రికా ఖండంలోని టాంజానియా ఉన్న కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన గొర్లె రమణ, గేదెల చిన్నమ్మలను ఐటీడీఏ పీఓ డా. లక్ష్మీషా బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృషి ఉంటే ఎటువంటి కార్యక్రమాన్నైనా సాధించవచ్చన్నారు. ఆగస్టు 15న కిలిమంజారో పర్వతం అధిరోహించి 600 అడుగుల భారత దేశ జెండాను ఎగురవేయడం గొప్ప విషయమని చెప్పారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు నారాయణుడు, స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రిన్సిపల్ ఎం. నరసింహులు, గిరిజన విద్యార్థి ఫెడరేషన్ సలహాదారు పి. భగవాన్, గురుకులం, ఓఎస్‌డీ భరత్, తదితరులు పాల్గొన్నారు.

SAKSHI arena one School fest
Brought to you by Dukes Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

చిన్నారుల ప్రతిభకు పట్టం

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017 SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగిరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లొకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

SAKSHI TELUGU DAILY OFFICE (RC), ZEAR COMPLEX, NEAR SBI FORT BRANCH, FORT JUNCTION , VIZIANAGARAM.
Nagesh: 9666283534 / 9951602843

27న జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

విజయనగరం రూరల్: విజయనగరం మండలం కొండకరకాంలో కిలారి పైడిరాజు స్మారకార్థం ఈ నెల 27న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు కిలారి రాంబాబు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న టోర్నమెంట్‌లో ఉత్తరాంధ్రలోని జట్లు పాల్గొనవచ్చున్నారు. విజేతలకు వరుసగా రూ.10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, నాలుగు వేల రూపాయల ప్రైజ్ మనీ అందించనున్నట్టు చెప్పారు. ఆసక్తిగల వారు ఈ నెల 26లోగా పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఎంట్రీ ఫీజులేదన్నారు. పూర్తి సమాచారం కొరకు 79953 73083, 72859 36051, 76610 22278, 70937 09894 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డి.గంగేష్, ఎన్.అప్పన్న, ఎం.పైడిరాజు, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్కూల్ గేమ్స్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

విజయనగరం మున్సిపాలిటీ: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న పలు క్రీడాంశాల్లో జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కోరాడ వెంకటప్రభావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎంఆర్ కళాశాల మైదానంలో అండర్–14 క్రికెట్ క్రీడాకారుల ఎంపికలతో పాటు అండర్–14/17 విభాగాల్లో బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపికలు జరుగుతాయన్నారు. అదేవిధంగా సిటీ క్లబ్‌లో లాన్‌టెన్నిస్....రాజీవ్ స్టేడియంలో బాక్సింగ్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ పోటీలు జరుగుతాయన్నారు. అర్హత, ఆసక్తి గల క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. అండర్–14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1-1-2004 తర్వాత అదే విధంగా అండర్–17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 1-1-2001 తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు విధిగా ఆధార్‌తో పాటు ముందు తరగతి మార్కుల లిస్టు, వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 97016 56856 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

28కి వాయిదా..

ఈనెల 26న సీతానగరంలో నిర్వహించేందుకు నిర్ణయించిన అర్చరీ క్రీడాకారుల ఎంపికలు వాయిదా పడినట్లు ప్రభావతి తెలిపారు. 28న పార్వతీపురంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ విషయాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు గమనించాలని కోరారు.

నైతిక విలువలకు నిలువుటద్దం 'టంగుటూరి'

- కలెక్టర్ వివేక్‌యాదవ్



టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

విజయనగరం గంటస్తంభం: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకమని, నైతిక విలువలకు ఆయన నిలువటద్దమని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. టంగుటూరి 146వ జయంతిని బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు జేసీ శ్రీకేష్ బి. లఠ్కర్, ఇతర అధికారులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు భాష మాట్లాడేవారికి ఒక రాష్ట్రం ఉండాలని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి టంగుటూరి అని అన్నారు. అలాగే స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సైమన్ కమిషన్ సమయంలో తెల్లదొరలకు ఎదురుగా గుండెను చూపి కాల్చండని ఎదురించి నిలబడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెవెన్యూ మంత్రిగా పని చేసిన ఆయన ఖాదీ, చేనేత వస్త్రాలకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అందుకే కలెక్టరేట్‌లో ఈరోజున చేనేత వస్త్రాలయం ప్రారంభించామని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేసిన టంగుటూరి బాలికల విద్యకు ప్రాముఖ్యత కల్పించారన్నారు. అలాగే కృష్ణా బ్యారేజీ నిర్మాణానికి కృషి చేశారన్నారు. ప్రతి వ్యక్తి జాతీయత భావం కలిగి ఉండాలని టంగుటూరి అభిప్రాయపడ్డారని తెలిపారు. ఆయన ఆస్తులు పత్రికలకు, ప్రజలకు దానం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో జేసీ శ్రీకేష్ బి.లఠ్కర్, జేసీ–2 నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్‌ఎస్ రాజ్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ఉత్తరాంధ్ర పర్యాటక దినోత్సవం' బాధ్యత ఏయూదే..



పర్యాటక ఉత్సవాల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

విజయనగరం అర్బన్: వచ్చే నెల 27న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఉత్తరాంధ్రలో చేపట్టనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ బాధ్యతలను ఆంధ్రా యూనివర్సిటీకే కేటాయించిందని ఏయూ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఏయూ క్యాంపస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల రోజుల పాటు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాల షెడ్యూల్‌ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మూడు జిల్లాల పరిధిలోని కార్యక్రమాలకు ఏయూ ప్రొఫెసర్ సాంబశివరావు కో–ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. పర్యాటక ఉత్సవాలలో ఈ ఏడాదికి 'స్థిరమైన పర్యాటకం – అభివృద్ధికి ఒక సాధనం' అనే అంశంగా ఐక్యరాజ్య సమితి నిర్దేశించిందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నాలుగు కళాశాలలో పోటీలను నిర్వహిస్తామని ప్రకటించారు. పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు, టూరిజం ఫొటోగ్రఫీ పోటీలు ఉంటాయని తెలిపారు. మొదటి విభాగంలో పోటీ అంశమైన 'స్థిరమైన పర్యాటక – అభివృద్ధికి ఒక సాధనం' పై అక్కడికక్కడే పోస్టర్ పెయింటింగ్ ఉంటుందన్నారు. ఈ పోటీలు మూడు జిల్లాల విశ్వవిద్యాలయ కేంద్రాలలో నిర్వహిస్తారని తెలిపారు. రెండో విభాగంలో పట్టణ పర్యాటకం, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక నిర్వహణ – మార్కెటింగ్, పర్యాటకం మరియు పరిసరాలు, ఔత్సాహిక పర్యాటకం, తదితర అంశాలపై నాలుగు వేల పదాలకు మించకుండా పేపర్ ప్రజెంటేషన్ సమర్పించాలని తెలిపారు. మూడవ విభాగంలో క్విజ్ పోటీలుంటాయని పేర్కొన్నారు. నాలుగో విభాగంలో టూరిజం ఫొటోగ్రఫీ పోటీలు ఉంటాయన్నారు. విజయనగరం జిల్లాకి సమన్వయకర్తగా ప్రొఫెసర్ పి.హనుమంతరావును నియమించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏయూ క్యాంపస్ ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ జి.యోహాన్‌బాబు, పి.హనుమంతరావు, ఎన్.సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ ఎన్‌వీఎస్‌సూర్యనారాయణ పాల్గొన్నారు.

వివరణ ఇవ్వాల్సిందే..

- ప్రగతి సాధించలేని ఏఈలపై కలెక్టర్ సీరియస్

విజయనగరం కంటోన్మెంట్: ఎన్టీఆర్ హౌసింగ్ పథకం ద్వారా కనీసం ప్రగతి సాధించలేని గుర్ల, మెరకముడిదాం, భోగాపురం, గజపతినగరం, సీతానగరం, మక్కువ మండలాల ఏఈలు ఆదివారం సాయంత్రం వచ్చి ప్రగతి వెనుకబాటుపై వివరణ ఇవ్వాల్సిందేనని కలెక్టర్ వివేక్ యాదవ్ అన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రత్యేకాధికారులతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో లక్ష మరుగుదొడ్ల నిర్మాణం, గృహ నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సదుపాయాలు, వనం–మనం, వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పంచాయతీల ద్వారా జనన, మరణ ధ్రువపత్రాలు సహా పదకొండు రకాల సేవలను అన్ని పంచాయతీలు ఆన్‌లైన్‌లోనే అందించాలన్నారు. ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఆయా పంచాయితీలు సిద్ధం కావాలని సూచించారు. లక్ష మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా ఆగస్టు 20 నాటికి అన్ని మండలాల్లో నిర్మించే మరుగుదొడ్ల వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టాల్సి ఉన్నప్పటికీ కొన్ని మండలాల్లో చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ల నుంచి మరుగుదొడ్ల నిధులు రికవరీ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీలకు 14వ ఆర్థిక సంఘ నిధులతో వంటపాత్రలు కొనుగోలు చేసి అన్న అమృతహస్తం కోసం వీటిని వినియోగించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ టి. అనిత, జేసీ శ్రీకేశ్ బి. లఠ్కర్, జేసీ–2 కె. నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్ఎస్ రాజ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎస్‌వీ రమణమూర్తి, డీపీఓ బి. సత్యనారాయణ,పాల్గొన్నారు.

భవితకు పునాది

కంప్యూటర్... లాప్‌టాప్... అంటే వినడమే తప్ప వాటి పనితీరు వారికి ఏమాత్రం తెలీదు. కానీ ఇప్పుడు వాటిపై అలవోకగా సాధన చేస్తున్నారు. సరికొత్త కోర్సులు సునాయాసంగా నేర్చుకోగలుగుతున్నారు. సామాన్య కుటుంబాలనుంచి వచ్చేవారికి చక్కని భవిత లభించాలి... కంప్యూటర్‌పై సంపూర్ణ పరిజ్ఞానం పెంచుకోవాలి... కార్పొరేట్‌కు దీటుగా రాటు దేలాలి... సాంకేతిక నైపుణ్యాన్ని ఆకళింపు చేసుకోవాలి... ఇదే లక్ష్యంతో గురుకులంలో ప్రత్యేక తరగతులు మొదలయ్యాయి. నిరుపేదలైన విద్యార్థినుల బంగారు భవితకు సోపానాలుగా రూపొందుతున్నాయి. నిపుణుల శిక్షణలో యానిమేషన్... డిజైనింగ్... వీడియో గేమ్స్... సొంతంగా రూపొందించుకునే శక్తిని సాధిస్తున్నారు. గూగుల్ సంస్థ పోటీలకు సమాయత్తమవుతున్నారు.


నెల్లిమర్ల గురుకులంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

నెల్లిమర్ల రూరల్: గురుకులాల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు గూగుల్ సంస్థ ఓ ప్రత్యేక కార్యక్రమానికి బీజం వేసింది. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినులకు పైసా ఖర్చు లేకుండా కంప్యూటర్ పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణను అందిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినుల్లో ఒక్కో పాఠశాల నుంచి 12మంది చొప్పున ఎంపిక చేసి నెల్లిమర్లలోని బాలికల గురుకుల పాఠశాలలో శిక్షణనిస్తున్నారు. 20రోజుల పాటు ఇక్కడే ఉండి మెలకువలను నేర్చుకుంటున్నారు.

- హైస్కూల్ స్థాయినుంచే విద్యార్థులకు సాంకేతిక శిక్షణ
- కంప్యూటర్‌పై సంపూర్ణ పరిజ్ఞానం పెంపొందించేందుకే
- గూగుల్ నిర్వహించే పోటీలకు సమాయత్తం
- నెల్లిమర్ల గురుకులంలో ప్రత్యేక తరగతులు
- శిక్షణ పొందుతున్న మూడు జిల్లాలకు చెందిన 55మంది

గూగుల్ పోటీలకు సమాయత్తం

మూడు జిల్లాల్లో ఉన్న సుమారు 20 సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి 12మంది వంతున బాల బాలికలను ఎంపిక చేసి వారికి కంప్యూటర్ ప్రాథమిక ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై గూగుల్ సంస్థ జాతీయస్థాయిలో నిర్వహించనున్న పోటీలకు వీరిని సిద్ధం చేస్తున్నారు. చదువుతో పాటు బాలబాలికల్లో ఆసక్తికి అనుగుణంగా సృజనాత్మకతను వెలికి తీస్తున్నారు. శిక్షణలో భాగంగా యానిమేషన్, డిజైనింగ్, వీడియో గేమ్స్‌ను రూపొందించడంలో పట్టు సాధించేలా తీర్చిదిద్దుతున్నారు. 5నుంచి 10వ తరగతి చదువుతున్న వారికి నిర్వహించే ఈ శిక్షణ అనంతరం ప్రతి విద్యార్థికి గూగుల్ సంస్థ ధ్రువపత్రం అందించనుంది. శిక్షణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఎంపిక చేసి సెప్టెంబర్‌లో జరగనున్న రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు.

ఉత్సాహంగా శిక్షణ

విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న గురుకులాల్లో చదువుతున్న బాలికలు మొత్తం 55మంది నెల్లిమర్ల గురుకులంలోనే శిక్షణ తీసుకుంటున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చి మరీ శ్రద్ధగా శిక్షణ పొందుతున్నారు. ప్రిన్సిపాల్ డి.రమాదేవి పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ శిక్షకులు రోజారాణి తరగతులను నిర్వహిస్తున్నారు. యానిమేషన్ విభాగంలో బర్త్‌డే కార్డు, అక్వేరియమ్స్, కన్వర్జేషన్ వంటి ఆసక్తి వీడియోలను పలువురు బాలికలు ఇప్పటికే రూపొందించారు. వివిధ అంశాలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ అక్కడున్న అధ్యాపకుల ప్రశంసలను పొందుతున్నారు.

శిక్షణతో ఉపాధి అవకాశాలు



విద్యార్థులకు సాంకేతికతపై ఇస్తున్న శిక్షణతో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి. బాలికలంతా కంప్యూటర్ విద్యపై ఆసక్తి కనబరుస్తున్నారు. పేద విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. మూడు దశల్లో విద్యార్థులకు శిక్షణను అందిస్తున్నాం. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ కంప్యూటర్ విద్యను ఒక సబ్జెక్టుగా పెడితే ఇంకా బాగుంటుంది.

– ***ఎల్.రోజారాణి***, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షకురాలు

సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది



శిక్షణ వల్ల మాలో పోటీతత్వం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ఆసక్తి పెరిగింది. ఈ శిక్షణ మా లాంటి పేద విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరం. సాంకేతికతపై పూర్తి అవగాహన సాధిస్తున్నాం. శిక్షకులు కూడా మంచిగా బోధిస్తున్నారు. అలాగే చదువుపై కూడా శ్రద్ధ పెరుగుతోంది. మా కాళ్లపై మేము నిలవగలమనే నమ్మకం ఏర్పడింది.

– ***బి.అనీష***, పదోతరగతి, చీపురుపల్లి, విజయనగరం జిల్లా

ఎంతో ఉపయోగం



ఈ శిక్షణ పై చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. ల్యాప్‌టాప్ గురించి ఇప్పటివరకు ఏమీ తెలియదు. ఈ శిక్షణ ద్వారానే కంప్యూటర్‌పై అవగాహన ఏర్పడింది. కోడింగ్ ద్వారా సరికొత్త అంశాలను నేర్చుకుంటున్నాం.

– ***బి.మౌనిక***, వంగర, శ్రీకాకుళం జిల్లా

కొలువు తీరేందుకు





- విభిన్న రూపాల్లో ప్రతిష్టకు సన్నద్ధమవుతున్న ప్రతిమలు
- వాడవాడలా ఉత్సాహంగా సాగుతున్న ఏర్పాట్లు
- పందిర్ల ఏర్పాటులోనూ... చూపిస్తున్న ప్రత్యేకతలు
- భారీ సెట్టింగులతో ఆకట్టుకునే యత్నం

బొజ్జగణపయ్య పండగకు ప్రతిమలు సమాయత్తమవుతున్నాయి. విభిన్న రూపాలు... భారీ సెట్టింగులతో విలక్షణమైన పందిర్లు రూపు దిద్దుకున్నాయి. బాహుబలిగా... పార్వతీనందనునిగా... సెల్ఫీ గణేశునిగా... భారీ కాయునిగా... గుజ్జురూపునిగా... ఇలా వేవేల రూపాలతో అలరించనున్నాయి. పర్యావరణ హితం కోరుతూ... ప్రజల్లో పెరుగుతున్న చైతన్యంతో మట్టివినాయక విగ్రహాలే ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. శుక్రవారం నుంచి మొదలుకానున్న ఈ ఉత్సవాలకు రెండు రోజుల ముందే విగ్రహాల తరలింపు ఊపందుకోవడంతో అంతటా సందడి చోటు చేసుకుంటోంది.


ఆకర్షణీయంగా సిద్ధమౌతున్న ప్రతిమలు

తుదిరూపు దిద్దుకుంటూ..

సాలూరు: పల్లె... పల్లెనా... వినాయచవితి పండగకు ప్రతిమలు సిద్ధ మవుతున్నాయి. ఇప్పటివరకు మట్టితో వినాయకప్రతిమలను తయారుచేయడంలో బిజీగా మారిన కుమ్మరి కళాకారులు రెండు రోజులుగా ఆకర్షణీయమైన రంగులను అద్దే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో మాదిరిగా చేతి బ్రష్షుతో మాత్రమే కాకుండా వాటర్ కలర్స్‌ను గన్‌తో పిచికారీ చేస్తూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు యత్నించడం విశేషం. రంగులద్దడంలో కుమ్మరి కుటుంబీకుల్లో మహిళలు, చిన్నారులు సైతం తమ ప్రతిభాపాటవాలను చూపుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలను తలదన్నేలా మట్టి ప్రతిమలను రూపొందిస్తున్నారు. స్థానికంగా తయారైన ప్రతిమలను సాలూరు పట్టణంతోపాటు సాలూరు, పాచిపెంట, రామభద్రపురం మండలాల ఉత్సవ నిర్వాహకులు కొనుగోలు చేసి తరలిస్తారు.


ప్రతిమకు రంగులద్దుతున్న మహిళలు

సెల్ఫీ గణేశా...



మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టి గణపతికి జేజేలు పలుకుదాం. మరి మీరూ మట్టిగణపతినే పూజిస్తున్నారా.. మీ వీధిలోగానీ... మీ ఇంట్లోగానీ మట్టి విగ్రహంతో సెల్ఫీతీసి 9553955798 నంబర్‌కు వాట్సాప్‌లో పంపండి. మంచిగా ఉన్నవాటిని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా... ఫోన్ నంబర్ మరచిపోకండేం...

మట్టి మేలు తలపెట్టవోయ్


ఎకో వినాయకులు


శృంగవరపుకోట: 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను' అన్న శ్రీశ్రీ కవిత ప్రేరణ ఇచ్చిందో ఏమో స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకోసం ఉపక్రమించారు. గణేశ్ నవరాత్రులు వస్తున్న సందర్భంగా పర్యావరణానికి హాని చేసే ఎనామిల్స్, రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే గణేశ్ విగ్రహాలు వినియోగించొద్దని... మనకు అందుబాటులో ఉన్న వస్తువులతో వినాయక విగ్రహాలు తయారు చేయొచ్చని... చెప్పేందుకు ప్రయత్నం చేశారు.


ఎకోఫ్రెండ్లీ వినాయక విగ్రహాలతో వివేకానంద విద్యార్థులు


మైదాపిండితో....


నవధాన్యాలతో...


క్యాబేజీ–వంకాయలతో...


కూరగాయలతో సిద్ధమైన గణపతి


కాగితంతో...


బియ్యంతో...


పసుపుతో...

50 రకాల ప్రతిమలతో షో


కళాశాలలో బీఏ చదువుతున్న విద్యార్థులు 50 మంది కలిసి 14 గ్రూపులుగా ఏర్పడి బుధవారం పర్యావరణ హితమైన గణేశ్ ప్రతిమల తయారీకి పూనుకున్నారు. నవధాన్యాలు, బియ్యం, మట్టి, పసుపు–కుంకుమ, కూరగాయలు, కాగితం, మైదాపిండి, పత్తి–ఊలు, వెల్లుల్లిపాయలు, బంగాళదుంప, క్యాబేజీ, సీడీలు వంటి సామగ్రితో సాయంత్రానికి వేర్వేరు భంగిమల్లో ఉన్న 50 వినాయక ప్రతిమలను సిద్ధం చేశారు. వాటిని కళాశాల ఆడిటోరియంలో ప్రదర్శించి వాటికి ధర నిర్ణయించి వేలం వేశారు. విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ వినాయకులను పూజించండి. మానవాళి ఆరోగ్యాన్ని సంరక్షించండి అంటూ ప్రచారం చేశారు. వీరి ప్రయత్నాన్ని విద్యాసంస్థల అధినేత సి.హెచ్.ఆర్.కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ భాస్కర్, సహాధ్యాపకులు అంతా అభినందించారు.

వాడవాడలా... సందడి!

విజయనగరం కంటోన్మెంట్: గణనాథునికి ఘనంగా పూజలర్పించేందుకు జిల్లా సంసిద్ధమైంది. ఊరూ వాడా ఏకమై ఏకదంతుని తొమ్మిది రోజుల పాటు స్మరించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పలు మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో పెద్ద పెద్ద వినాయక విగ్రహాలు సిద్ధం అయ్యాయి. మరో పక్క భారీ సెట్టింగులతో ఆయా గ్రామాల్లో అలరారేందుకు కావాల్సిన ముస్తాబు చేస్తున్నారు. మరికొద్ది గంటల్లో మహా గణపతీ మనసా స్మరామీ అంటూ జిల్లా భక్తిభావంతో ఉప్పొంగే సమయం రానున్నది. జిల్లాలో చాలా చోట్ల కల్యాణమండపాల్లా సెట్లు వేస్తున్నారు. భారీ సెట్టింగులతో వినాయక చవితి ఉత్సవాలు చేసేందుకు జిల్లాలోని యువత, పెద్దలు, ప్రజా ప్రతినిధులు కూడా సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో పలు గ్రామాలకు విగ్రహాలను తరలిస్తున్నారు. ఒక్కో విగ్రహానికి రూ. 2వేల నుంచి సుమారు రూ. 50 వేల వరకూ ఖర్చు చేస్తున్నారు. ఎస్.కోట, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, చీపురుపల్లి, కొత్తవలస వంటి పట్టణాల్లో అయితే ఈ ఖర్చులు మరింత ఎక్కువవుతున్నాయి.

శుక్లాంబర'ధర'ం!

ఈ ఏడాది మహాగణపతి వేడుకలు బాగా ఖర్చుతో కూడుకుంటున్నాయి. నిత్యవసర సరకులతోపాటు వినాయక చవితికి సంబంధించిన పూజా సామగ్రి వస్తువుల ధరలు కూడా భారీగానే ఉన్నాయి. దీంతో వినియోగదారులు హడలి పోతున్నారు. అరటిపండ్లు డజను రూ.60 నుంచి రూ. 80లు పలుకుతున్నాయి. ఇక టెంకాయలు ఒక్కోటి రూ. 20కి తక్కువ లేదు. విఘ్నేశ్వరుడికి ఇష్టమైన వెలగపండు ఎన్నడూ లేనంతగా ఒక్కోటీ రూ.10లు పలుకుతోంది. ఇక ఇతర పండ్ల రకాలన్నీ రూ.వందకు పై మాటే! దీంతో వినాయక చవితి పండగ కాస్త ఖర్చుతో కూడుకున్నదేనని వినియోగదారులు వాపోతున్నారు. అయితే ఆదిదేవుని పండగ కావడంతో అందరూ ఇష్టపడి ధరలు ఎక్కువయినా తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు.


అలంకరణ చేసుకుని సిద్ధమైన గణనాథులు

'ఎకో' దంతాయ... వంక్రతుండాయ..

- సాక్షి, స్పార్క్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విజయనగరం మున్సిపాలిటీ: ప్రజాహితమే ధ్యేయంగా పాఠకుల మన్ననలు పొందుతున్న 'సాక్షి' దిన పత్రిక సమస్త జీవకోటి మనుగడకు ఆధారమైన పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందడుగు వేసింది. దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే వినాయక చవితి పండుగలో ప్రజలంతా మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని సూచిస్తూ బుధవారం స్థానిక కోట జంక్షన్, జీయర్ కాంప్లెక్స్‌లోని 'సాక్షి' కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసింది. స్పార్క్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో 500 మట్టి ప్రతిమలను 'సాక్షి' విజయనగరం బ్యూరో ఇన్‌చార్జి బోణం గణేష్, స్పార్క్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పి.వి.పద్మనాభం, భవానీ భక్తులకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో 'సాక్షి' సిబ్బంది పాల్గొన్నారు.


మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్న 'సాక్షి', స్పార్క్ ప్రతినిధులు